# ఈరోజు తెలంగాణ
ప్రజల ఆయుధం..

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ    ఎడిటర్ : టి రామకృష్ణ    సంపుటి : 01    సంచిక : 114 గురువారం 15-2025



## విలేకరులు కావలెను
ఈరోజు తెలంగాణ పేపర్లో. పనిచేయుటకు విలేకరులు కావలెను. మండల. జిల్లా. వారీగా కావాలి ఆసక్తిగలవారు నెంబర్కు ఫోన్ చేయగలరు
ఫోన్ నెంబర్ : 8008836669


## ఆధునిక యుద్ధంలో భారత్
# నిర్ణయాత్మక విజయం..
### కొత్త చరిత్రను సృష్టించిన ఆపరేషన్ సింధూర్..



పహెల్గామ్ ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది.. ఆపరేషన్ సింధూర్ పేరుతో పాక్‌లోని ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. మే 7, 2025న చేపట్టిన ఆపరేషన్ సింధూర్.. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో భారతదేశ సైనిక, వ్యూహాత్మక పరాక్రమాన్ని ప్రదర్శించింది. పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై ఈ సర్జికల్ స్ట్రైక్ చేసింది.. ఇది భారత సైన్యం, ఖచ్చితత్వం, శక్తిని ప్రదర్శించింది. ఆపరేషన్ సిందూర్ తో, వ్యూహాత్మక సంయమనం అంటే వెనక్కి తగ్గడం కాదని మరియు రెచ్చగొట్టబడినప్పుడు, అది కొలవబడిన కానీ భారీ ప్రతిస్పందనను అందించగలదని మరియు అందిస్తుందని భారతదేశం చూపించింది.%Xఅఎఋ-ౖఋఎఅర్ఋఅ%: ఆధునిక యుద్ధంలో భారత్ నిర్ణయాత్మక విజయం.. అంతర్జాతీయ రక్షణ నిపుణులు ఏమన్నారంటే..%ఆపరేషన్ సింధూర్.. ప్రపంచవ్యాప్తంగా మారుమ్రోగుతోన్న పేరు.. పాకిస్తాన్‌కు నిద్రలేకుండా చేసిన భారత వ్యూహం.. ఉగ్రవాద మూలాలు ఎక్కడున్నా సరే దేశంలోకి ప్రవేశించి మరి.. వేటాడుతాం.. వెంటాడుతాం.. అని హెచ్చరించిన భారతదేశ పరాక్రమం.. అసలు పాకిస్తాన్‌కు ఇంతవరకూ చూపించింది ట్రైలరే.. ఆపరేషన్ సిందూర్ తర్వాత దయాది దేశం పాక్ మళ్లీ తోక జాడిస్తే అసలు సినిమా ముందు చూపిస్తామని భారత్ జారీ చేసిన హెచ్చరికలు.. స్పష్టమైన విధానాలు.. ప్రపంచ దృష్టిని ఆకర్షించాయి..



## నీళ్లు కాదు..
# నిధులే పారాయి

- రూ.2లక్షల కోట్లు ఖర్చు..అయినా పూర్తి కానిప్రాజెక్టులు లక్ష కోట్లు ఖర్చుపెట్టి కాళేశ్వరంకట్టారు..
- వెయ్యి ఎకరాలకూ నీళ్లు ఇవ్వలేదు
- మట్టి పరీక్షలు లేకుండానే కాళేశ్వరం నిర్మాణం

**హైదరాబాద్ :** రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేయాలన్నదే కాంగ్రెస్ ప్రభు త్వ సంకల్పమని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అ న్నారు. బుధవారం కొలువుల పండగలో భాగం గా జలసౌధలో జరిగిన కార్యక్రమంలో 244 మం ది ఇంజినీర్లు, 199 మంది టివోలకు ఉద్యోగ ని యామక పత్రాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ లు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు ఆత్మగౌరవం తో బతకడానికి వీలైన పరిస్థితులు కల్పించడానికి మీరు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కోరారు. మీరంతా వ్యవసాయకుటుంబంలోంచి వచ్చిన వారే ఈ రోజు ఉద్యోగాల్లో చేరుతున్నారు.మీ నియామక పత్రాలు మీ ఇంటివద్దకే పంపించవచ్చు కానీ, మీతో ఇక్కడకు వచ్చిన మీ తల్లిదండ్రుల కళ్లల్లో ఆనందం చూడాలనే

మిగతా 2లో



## రామప్పలో..
# మదనికల మందహాసం

ములుగు జిల్లా ప్రతినిధి/వరంగల్ కార్పొరేషన్: ప్రపంచ సుందరీమణులు బుధవారం వరంగల్, ములుగు జిల్లాల్లో సందడి చేశారు. ములుగు జిల్లా, రామప్ప ఆలయంలో ప్రపంచ సుందరీమణులు బుధవారం సందడి చేశారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎస్పి శభరీష్, జిల్లా టూరిజం శాఖ అధికారులు వారికి ఘనంగా స్వాగతం పలికారు. గుస్సాడి నృత్య ప్రదర్శన, ఒగ్గుడోలు ద్వారా కళాకారులు వారికి ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలోకి చేరుకున్న సుందరీమణులు ఎవరికి వారే స్వయంగా కాళ్ళు కడుక్కుని పూజలు చేసేందుకు వెళ్ళారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, సిబ్బంది వారికి ఘనస్వాగతం పలికారు. అనంతరం వారు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. రామప్ప ఆలయ విశిష్టత, చరిత్రను అడిగి తెలుసుకున్నారు. పురాతన ఆలయాన్ని తిలకించి మంత్రముగ్ధులయ్యారు. ఆలయ తీరుతెన్నులను తనివితీరా తిలకించి ఫిదా అయ్యారు.%ప్రపంచ సుందరీమణులు తెలుగు తనం ఉట్టిపడేలా పట్టుచీర, పట్టు పరికిణీలు కట్టుకొని, తిలకం దిద్దుకొని అచ్చం తెలంగాణ అమ్మాయిలను మరిపించేలా రామప్ప ఆలయాన్ని సందర్శించారు. ఆలయ విశిష్టతను తెలుసుకున్న వారు ఆలయానికి సంబంధించిన చిత్రాలను తమ సెల్‌ఫోన్‌లో బంధించి ఆనందించారు. కాగా, యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయానికి చేరుకున్న సుందరీమణులకు

మిగతా 2లో



## కాంగ్రెస్ కు బుల్డోజర్ల కంపెనీలతో ఒప్పందం


వరంగల్‌లో కూల్చివేతలపై బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. బుల్డోజర్ కంపెనీలతో ప్రభుత్వం రహస్య ఒప్పందం చేసుకుందా? అని కెటిఆర్ ప్రశ్నించారు. పేదల ఇళ్లు, దుకాణాలను ఎందుకు కూల్చుతున్నారని, వారి జీవితాలను బుల్డోజర్ల కింద ఎందుకు నలిపేస్తున్నారని ఆయన నిలదీశారు. తెలంగాణలో ప్రతిరోజూ పేదల ఇళ్లతో పాటు వారి జీవితాలపై బుల్డోజర్ల తో దాడి చేయడం ఏంటని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి బుల్డోజర్ కంపెనీలతో రహస్య ఒప్పందం ఏమైనా ఉందా అని నిలదీశారు.తాజాగా వరంగల్ లో కూల్చివేతలపై ఎక్స్ వేదికగా పోస్టు చేసిన కేటీఆర్ మిస్ వరల్ కంటెస్టెంట్స్ వరంగల్ లోని వెయ్యి స్తంభాల గుడి, రామప్ప ఆలయాన్ని సందర్శిస్తున్న నేపథ్యంలో వరంగల్ లో అధికారులు పేదల ఇళ్లను కూల్చుతున్నారు. ఈ ఘటనపై కేటీఆర్ స్పందిస్తూ అందాల పోటీల కోసం పేదల ఇళ్లను ధ్వంసం చేయడమేనా ప్రజాపాలన అంటే అని నిలదీశారు. రాజభవనాలలో విలాసవంతమైన విందులు చేసి రూ. 200 కోట్లతో పాటు కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని వృథా చేసిన తర్వాత మీ క్రూరమైన బుల్డోజర్లతో పేదల జీవితాలను నలిపివేయాల్సి వచ్చిందా అని నిలదీశారు.

## జైషే చీఫ్ మసూద్‌కు రూ.14కోట్ల ఎక్స్‌గ్రేషియా



పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా భారత్ ఆపరేషన్ సిందూర్ పేరిట దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో జైషే మహమ్మద్ సంస్థ చీఫ్ మసూద్ అజార్ కుటుంబ సభ్యులతోపాటు అతడి సన్నిహితులు మొత్తం 14 మంది మరణించారు. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. భారత్ దాడుల్లో చనిపోయిన మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించుకుంది మృతులు ఒక్కొక్కరికి రూ. కోటి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని నిర్ణయించినట్లు సమాచారం.దీంతో జైషే మహమ్మద్ సంస్థ చీఫ్ మసూద్

మిగతా 2లో



### కర్రెగుట్టలో 31 మంది నక్సల్స్‌ను హతమార్చాం. కేంద్ర హెూం మంత్రి అమిత్

## ఏ కొనుగోలు కేంద్రం వద్ద చూసినా రైతన్నల కన్నీటి గాథలే:హరీష్ రావు



రాష్ట్రంలో ఏ కొనుగోలు కేంద్రం వద్ద చూసినా రైతుల కన్నీటి గాథలే అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. కని పెంచిన పిల్లలు కళ్ళ ముందే కనుమరుగు అయినట్టు, ఇంటి దూలం ఇరిగి ఒక్కసారిగా భుజం మీద పడ్డట్టు, ఆరుగాలం శ్రమించి పండించిన పంట గాలి వానకు తడిసి ముద్ద అయితే అన్నదాతకు ఎంత యాతనా, ఎంత కడుపు కోత? అని హరీశ్‌రావు ప్రశ్నించారు.రాష్ట్రంలో ఏ కొనుగోలు కేంద్రం వద్ద చూసినా రైతన్నల కన్నీటి గాథలే, ఎవరిని కదిలించినా కన్నీటి వేదనే కనపడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈరోజు తెలంగాణ
ప్రజల ఆయుధం..

గురువారం 14 మే 2025

# నీళ్లు కాదు.. నిధులే పారాయి

ఇక్కడ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేశామన్నారు. తెలంగాణ రాష్ట్ర నిర్మాణంలో మీరు భాగస్వామ్యం కా వాలనే చిత్తశుద్ధి తో పనిచేయాలని పిలుపునిస్తూ వారందరికి అభినందనలు తెలియజేశారు. ఇది ఉ ద్యోగం కాదు, ఒక భావోద్వేగం, ఈ భావోద్వేగానికి మీరే ప్రతినిధులు అని అన్నారు. నీళ్లు మన నాగరికత, నీళ్ల కోసమే తెలంగాణ ఉద్యమం పుట్టిందని, నీళ్ళ కోసం మొదలైన మన ఆకాంక్షనే రాష్ట్రాన్ని సాదించి పెట్టిందన్నారు. భావోద్వేగంతో కొన్ని పార్టీలు రాజకీయ లబ్ది పొందాయని, రెండు లక్షల కోట్లు ఖర్చుపెట్టినా తెలంగాణలో ఉమ్మడి రాష్ట్రంలో మొదలు పెట్టిన ప్రాజెక్టులు ఇప్పటికీ పూర్తికాలేదన్నారు. నిధులు పారాయి కానీ నీళ్లు పారలేదని విమర్శించారు. తెలంగాణ వచ్చి పదేండ్లు అయినా ఆ ప్రాజెక్టు ఇంకా ఎందుకు పూర్తి కాలేదని ఆయన ప్రశ్నించారు.

ఈ నిధులు ఎవరి జేబుల్లోకి వెళ్లాయో మేధావులు, ఉద్యోగులు ఆలోచన చేయాలని కోరారు. అందుకే ప్రాజెక్టులు పూర్తిచేయాలన్న సంకల్పంతోనే తమ ప్రభుత్వం పనిచేస్తుందని, అందుకే నీటిపారుదల శాఖలో ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తున్నమని చెప్పారు. మా ప్రభుత్వం వచ్చిన పదిహేను నెలల్లోనే ఒక్క నీటిపారుదల శాఖ పరిధిలోనే 1,161 ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసినట్లు తెలిపారు. ఆనాడు తొలి భారత ప్రధానమంత్రి పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ ఇరిగేషన్, ఎడ్యుకేషన్ అంశాలకు ప్రాధాన్య ఇచ్చారని, నాడు పండిత్ నెహ్రూ తీసుకున్న నిర్ణయాలు, పూర్తిచేసిన ప్రాజెక్టులతోనే ఈరోజు ప్రపంచదేశాల ముందు ఆత్మగౌరవంతో దేశాన్ని నిలబెట్టిందన్నారు. ఆనాడు బాక్రానంగల్ డ్యామ్, నాగార్జునసాగర్, శ్రీశైలం వంటి ప్రాజెక్టు తొలిప్రధాని మొదలు పెట్టినవేనన్నారు. సాంకేతిక పరిజ్ఞానం లేనప్పుడు ఎన్నో ప్రాజెక్టు కట్టారు. 1908లో ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌ల ప్రాజెక్టులను చూడండి, అవి నిటారుగా నిలబడ్డాయి, కానీ గత పాలకులు కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్ళలోనే కట్టడం, కూలడం రెండూ జరిగిపోయాయని విమర్శించారు. లక్షా రెండువేల కోట్ల కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించారు.

కాళేశ్వరం నుంచి నికరం యాభై వేల ఎకరాలకు కూడా ఇవ్వలేకపోయారు. కట్టిన మూడేండ్లలోనే కుప్పకూలిన ప్రాజెక్టు ఈ భూ ప్రపంచంలోనే కాళేశ్వరం ప్రాజెక్టు. విధుల్లోకి చేరాక పాత నీటిపారుదల ప్రాజెక్టులతో పాటు కాళేశ్వరం ప్రాజెక్టులను కూడా చూడాలని వారికి సూచించారు. ప్రాజెక్టులను ఎలా కట్టకూడదో, ఎలా కడితే ప్రజలకు నష్టం జరుగుతుందో అనేదానికి కాళేశ్వరం ఒక ఉదాహరణగా ఆయన పేర్కొన్నారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం ప్రాజెక్టులు కట్టిన చోట కనీసం సాయిల్(మట్టి నమూనాలు) టెస్టులు కూడా చేయలేదని తెలిపారు. 80వేల పుస్తకాలు చదివిన వ్యక్తి ఇంజినీరుగా మారి కట్టిన కాళేశ్వరం పరిస్థితి ఇది అని అన్నారు. ఇంజినీర్ల పని ఇంజినీర్లే చేయాలి, రాజకీయ నాయకుల పని రాజకీయనాయులు చేయాలని, పరిమిత జ్ఞానంతో రాజకీయనేతల మాటలు మాటలు నమ్మి ఇంజినీర్లు ఏమైనా చేస్తే ఊచలు లెక్కబెట్టాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి హెచ్చరించారు. ఇంజినీర్లు తమ విచక్షణతో పనిచేయాలని కోరారు. తెలంగాణ ప్రజలకు బిగ్గెస్టు సెంటిమెంట్ నీళ్లు అని, 75 శాతం పూర్తి అయిన ప్రాజెక్టులను తక్షణమే పూర్తిచేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం ఉంది.

ఎవరి నిర్లక్షం వల్ల ఎస్ఎల్‌బిసి పూర్తి కాలేదో అందరికీ తెలుసునని, ఎస్ఎల్‌బిసి టన్నెలు విషయంలో గత ప్రభుత్వం పదేండ్ల పట్టించుకోలేదు. మూడు లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చే ఎస్ఎల్‌బిసిని ఉద్దేశ్యపూర్వకంగానే నిర్లక్షం చేశారని వివరించారు. తమ ప్రభుత్వం ఎస్ఎల్‌బిసి, సీతారామ, దేవాదుల, నెట్టెంపాడు, సమ్మక్క సారక్క ప్రాజెక్టులను మొదటి ప్రాధాన్యతగా తీసుకుని పనిచేస్తుందని స్పష్టం చేశారు. గత 14నెలల్లో 60వేల ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రైవేటు రంగంలో లక్ష ఉద్యోగాలు తమ ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. దశాబ్దాలుగా భర్తీకాని గ్రూప్ ౧-1 563 ఉద్యోగనియామకాలకు కొందరు అడ్డుపడుతున్నారు. దీని వెనుకాల రాజకీయపార్టీలు, నాయకులు ఎవరు ఉన్నారో కూడా మాకు తెలుసునన్నారు. ఏది ఏమైన త్వరలోనే పబ్లిక్ సర్వీసు ఉద్యోగాల నియామకాలను పూర్తిచేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, నీటిపారుదల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఆధునిక యుద్ధంలో భారత్ నిర్ణయాత్మక విజయం..

. మే 7, 2025 ఉదయం, ఆపరేషన్ సింధూర్ ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో భారతదేశం విధానంలో శక్తివంతమైన మార్పును గుర్తించింది. ఇది కేవలం మరొక సైనిక చర్య కాదు.. సరిహద్దు దాడులను ఎదుర్కొంటూ భారతదేశం మౌనంగా ఉండదని ప్రపంచానికి చాటిచెప్పిన స్పష్టమైన సందేశం. ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్రవాద దాడి జరిగిన సరిగ్గా రెండు వారాల తర్వాత ఈ ఆపరేషన్ జరిగింది.. పహల్గామ్ ఉగ్రవాద దాడిలో నేపాలీ జాతీయుడు సహా 26 మంది పౌరులు మరణించారు. మతం పేరుతో ఉగ్రమూకలు మారణహోమం సృష్టించాయి.. ఆ దాడి యావత్ దేశాన్ని కుదిపేసింది.. ప్రజల ఆగ్రహం కట్టలు తెంచుకుంది.. మేమంతా ఒక్కటే.. కఠిన చర్యలు తీసుకోవాలంటూ భారతీయులందరినీ ఏకం చేసింది. ఆ తర్వాత భారత ప్రభుత్వం వెంటనే.. పాకిస్తాన్ పై దృఢంగా స్పందించింది.

పక్కా ప్రణాళికతో కూడిన దాడిలో, భారత సైన్యం.. పాకిస్తాన్ %-% పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని జైష్-ఎ-మొహమ్మద్, లష్కరే-తోయిబా, హిజ్బుల్ ముజాహిదీన్‌లకు చెందిన తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకుంది. ముజఫరాబాద్‌లోని సవాయి నాలా క్యాంపు, ముజఫరాబాద్‌లోని సయ్యద్నా బిలాల్ క్యాంప్, కోట్లిలోని గుల్పూర్ క్యాంప్, భీంబర్‌లోని బర్నాలా క్యాంప్, కోట్లిలోని అబ్బాస్ క్యాంప్, సియాల్‌కోట్‌లోని సర్జల్ క్యాంప్, సియాల్‌కోట్‌లోని సర్జల్ క్యాంప్, సియాల్‌కోట్‌లోని మెహమూనా జోయా క్యాంప్, మురిడ్కేలోని మర్కజ్ తైబా క్యాంప్, ముజఫరాబాద్‌లోని సయద్నా బిలాల్ క్యాంపు ఈ తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను భారత్ టార్గెట్ గా చేసుకుని.. వాటన్నింటిని ధ్వంసం చేసింది. భారతదేశం తన లక్ష్యాలను తెలివిగా ఎంచుకుంది.. ఈ మిషన్ ఉగ్రవాద స్థావరాలను మాత్రమే నాశనం చేయడంపై దృష్టి సారించిందని నిర్ధారించుకుంది. లక్ష్యం స్పష్టంగా ఉంది.. ఎటువంటి పెద్ద సంఘర్షణను ప్రారంభించకుండానే దోషులను శిక్షించడం. ఈ ఆపరేషన్ భారతదేశ సైనిక వ్యూహంలో గణనీయమైన మార్పును గుర్తించింది.. ఇది పాకిస్తాన్‌పై వేగవంతమైన, నిర్ణయాత్మక విజయానికి దారితీసింది. ఈ సంఘర్షణ సమయంలో భారతదేశం ఆధునిక యుద్ధ నైపుణ్యాన్ని టామ్ కూపర్, జాన్ స్పెన్సర్, జెన్నిఫర్ జెంగ్ వంటి ప్రఖ్యాత అంతర్జాతీయ విశ్లేషకులు ప్రశంసించారు. ఆస్ట్రియన్ సైనిక చరిత్రకారుడు టామ్ కూపర్ భారతదేశం వైమానిక ప్రచారాన్ని "స్పష్టమైన విజయం"గా అభివర్ణించారు.. పాకిస్తాన్ విశ్వసనీయ ప్రతిస్పందనను అందించలేకపోవడం భారతదేశ వ్యూహం ప్రభావాన్ని నొక్కి చెబుతుందని కూపర్ అన్నారు. పాకిస్తాన్ నిరోధక వ్యూహం వైఫల్యాన్ని గమనిస్తూ కూపర్ దీనికి మద్దతు ఇచ్చారు..

పాకిస్తాన్ చర్యలకు ప్రతిస్పందనగా భారతదేశం ప్రతీకారం తీర్చుకోవడం.. ఈ క్రమంలో పాకిస్తాన్ దూకుడు %-% అణు దాడి బెదిరింపులపై ఆధారపడటంలో "విఫలమైంది" అని ఆయన అన్నారు. భారీ నష్టాలను చవిచూసిన తర్వాత ఇస్లామాబాద్ లోని పాకిస్తాన్ నేతలు "కాల్పుల విరమణ" కోసం సమీపించడం ప్రారంభించినందున పోరాటం ఆగిపోయిందని కూడా ఆయన అన్నారు. ఇది భారతదేశానికి స్పష్టమైన విజయమని, ఇస్లామాబాద్ "కాల్పుల విరమణ"కు పిలుపునిచ్చిందని ఆయన అన్నారు. దాడి చేసే %ఖూాం% ల వంటి ప్రభావవంతమైన మందుగుండు సామగ్రి తగినంతగా లేకపోవడం వల్ల పాకిస్తాన్ ఆపరేషన్ నిలిపివేయాలని నిర్ణయించుకుందని ఆయన సూచించారు.

ఇన్స్టిట్యూట్ ఫర్ మోడరన్ వార్‌ఫేర్‌లో అర్బన్ వార్‌ఫేర్ స్టడీస్ చైర్మన్ జాన్ స్పెన్సర్.. భారతదేశం విధానాన్ని వ్యూహాత్మక సంయమనం, పట్టుదలకు నిదర్శనంగా ప్రశంసించారు. పాకిస్తాన్ భూభాగం నుంచి ఉగ్రవాద దాడులను యుద్ధ చర్యలుగా పరిగణించి, ఆపరేషన్ సిందూర్ తో భారతదేశం రెడ్ లైన్ ను పునర్నిర్వచించిందని ఆయన అన్నారు. "భారతదేశం బలంగా ఎదురుదాడి చేసింది, కానీ సాధారణ యుద్ధం ప్రారంభమయ్యే ముందు ఆగిపోయింది" అని స్పెన్సర్ వ్యాఖ్యానించాడు. ఆపరేషన్ సిందూర్‌ను భారతదేశానికి "పెద్ద విజయం" అని ఆయన అభివర్ణించారు. కేవలం నాలుగు రోజుల క్రమాంకనం చేసిన సైనిక చర్యలోనే భారతదేశం "తన వ్యూహాత్మక లక్ష్యాలను సాధించింది.. అధిగమించింది". స్పెన్సర్ దీనిని కేవలం ప్రతీకాత్మక శక్తిగా కాకుండా "నిర్ణయాత్మక శక్తిగా, స్పష్టంగా తీసుకున్న నిర్ణయం" గా అభివర్ణించారు. భారతదేశ విజయాన్ని వివరించే అనేక కీలకమైన వ్యూహాత్మక అంశాలను స్పెన్సర్ వివరించారు: పాకిస్తాన్ గడ్డ నుంచి జరిగే ఉగ్రవాద దాడులను ఇప్పుడు ఆ దేశం సైనిక బలగాలతో ఎదుర్కొంటుంది. ఇది ఒక ఉదాహరణగా నిలుస్తుంది. దీనికి ఓ కొత్త గీతను గీసి అమలు చేశారు.. అని చెప్పారు. సైనిక ఆధిపత్య ప్రదర్శన: ఉగ్రవాద స్థావరాలు, డ్రోన్ సమన్వయ కేంద్రాలు, వైమానిక స్థావరాలు సహా "పాకిస్తాన్‌లోని ఏ లక్ష్యాన్ని అయినా" ఛేదించగల సామర్థ్యాన్ని భారతదేశం ప్రదర్శించింది. దీనికి విరుద్ధంగా, పాకిస్తాన్ భారతదేశంలోని ఏ సురక్షిత ప్రాంతాలలోకి చొచ్చుకుపోలేకపోయింది. స్పెన్సర్ దీనిని "అధిక ఆధిపత్యం"గా అభివర్ణించాడు, దీని ద్వారానే "నిజమైన నిరోధం స్థాపించబడుతుందని" ఆయన చెప్పారు. పునరుద్ధరించబడిన నిరోధం: బలవంతంగా ప్రతీకారం తీర్చుకోవడం ద్వారా కానీ పూర్తి స్థాయి యుద్ధాన్ని ఆపడం ద్వారా, భారతదేశం నియంత్రిత ఉధృతి ప్రతిస్పందించడానికి దాని సంసిద్ధత %-% సామర్థ్యాన్ని స్పష్టంగా సూచిస్తుంది, తద్వారా నిరోధాన్ని పునరుద్ధరించింది. వ్యూహాత్మక స్వాతంత్ర్యాన్ని నొక్కి చెప్పడం: భారతదేశం అంతర్జాతీయ మధ్యవర్తిత్వాన్ని కోరకుండానే సంక్షోభాన్ని నిర్వహించింది.. సార్వభౌమ నిబంధనలపై తన సిద్ధాంతాన్ని వర్తింపజేసింది.

ఆపరేషన్ సింధూర్: సైనిక %-% వ్యూహాత్మక చరిత్రలో ఒక నిర్ణయాత్మక క్షణం.. ఆపరేషన్ సింధూర్ భారతదేశ ఆధునిక సైనిక, వ్యూహాత్మక చరిత్రలో ఒక నిర్ణయాత్మక క్షణంగా నిలుస్తుంది.. ఈ ప్రచారం జాతీయ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడం.. పౌర జీవితాలను రక్షించడం గురించి ఎంతగానో ఖచ్చితత్వం, నిరోధం గురించి కూడా అంతే ముఖ్యమైనది. ఈ ఆపరేషన్ చారిత్రాత్మకంగా నిలిచిన క్షణం మే 7న, భారతదేశం రాఫెల్ జెట్‌లు, బ్రహ్మోస్ క్షిపణులను ఉపయోగించి జైష్-ఎ-మొహమ్మద్, లష్కరే-ఎ-తోయిబాకు చెందిన ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకుని భారీ వైమానిక దాడి చేయంతో.. పాకిస్తాన్ ప్రాక్సీ నెట్‌వర్క్‌కు తీవ్ర దెబ్బ తగిలింది. మే 8: లాహోర్‌లోని పాకిస్తాన్ -16 వైమానిక రక్షణ వ్యవస్థలను ఖచ్చితమైన దాడులు ధ్వంసం చేశాయి.. దీనితో పాకిస్తాన్ విదేశీ సైనిక సాంకేతికతపై ఆధారపడటం బయటపడింది. మే 9: భారత దళాలు నూర్ ఖాన్, రఫీకితో సహా కీలకమైన వైమానిక స్థావరాలపై బాంబు దాడులు చేశాయి.. దీనితో పాకిస్తాన్ వైమానిక సామర్థ్యాలు తగ్గాయి. డ్రోన్లు, క్షిపణులు, జెట్‌లను ఉపయోగించి పాకిస్తాన్ ప్రతీకార దాడికి ప్రయత్నించిన ఈ ప్రయత్నం భారతదేశ %ూ%-400 ట్రయంఫ్ %-% ఇతర రక్షణ వ్యవస్థల ద్వారా భగ్నం చేయబడింది. పాకిస్తాన్ నష్ట వాదనలను "ప్రచారం"గా భారతదేశం తోసిపుచ్చింది. ఆరు క్షిపణులను భారత వైమానిక రక్షణ దళాలు అడ్డుకోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ వైఫల్యం సంఘర్షణలో ఒక "ముఖ్యాంశం"గా నిలిచింది. పాకిస్తాన్ జనరల్ అసిమ్ మునీర్ అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో, ఉపాధ్యక్షుడు జెడి వాన్స్, సౌదీ విదేశాంగ మంత్రిని సంప్రదించి, "పూర్తి పతనాన్ని" నివారించడానికి సహాయం కోసం వేడుకున్నారు..

మే 10: పాకిస్తాన్ డిజిఎంఓ కాల్పుల విరమణను అభ్యర్థించింది.. ప్రాణాలను కాపాడుకునేందుకు ప్రయత్నించింది..

అంతర్జాతీయ నాయకుల మధ్యవర్తిత్వంతో, సాయంత్రం 5:00 గంటలకు కాల్పుల విరమణ అమల్లోకి వచ్చింది. దాడుల స్థాయి లేదా విజయం ముఖ్యం, కానీ అవి పంపిన సందేశం ఏమిటంటే: భారతదేశం ఇకపై సీమాంతర ఉగ్రవాదాన్ని ఒక ప్రమాణంగా సహించదు.. నియంత్రిత, చట్టబద్ధమైన.. వ్యూహాత్మకంగా అధిక శక్తితో ప్రతిస్పందిస్తుంది. వేగవంతమైన చర్య %-% బాగా ఆలోచించిన వ్యూహం ద్వారా, భారతదేశం కీలకమైన ఉగ్రవాద మౌలిక సదుపాయాలను కూల్చివేయడంలో, కీలకమైన సైనిక ముప్పులను తటస్థీకరించడంలో, చాలా కాలంగా క్షీణించిన నిరోధాన్ని పునరుద్ధరించడంలో విజయం సాధించింది. పూర్తి స్థాయి యుద్ధం, పౌర ప్రాణనష్టాలను నివారించేటప్పుడు ఇదంతా సాధించబడింది. టామ్ కూపర్, జాన్ స్పెన్సర్, జెన్నిఫర్ జెంగ్ నొక్కిచెప్పినట్లుగా, ఈ ఆపరేషన్ భారతదేశం అభివృద్ధి చెందుతున్న రక్షణ సిద్ధాంతాన్ని ప్రతిబింబిస్తుంది. ఇది దృఢమైనది, బాధ్యతాయుతమైనది.. అత్యంత శక్తివంతమైనది. పాకిస్తాన్ తన ఆస్తులను కాపాడుకోవడంలో లేదా సమర్థవంతమైన ప్రతిదాడిని ప్రారంభించడంలో విఫలమవడం, ఆ తర్వాత కాల్పుల విరమణ కోసం వెంటనే విజ్ఞప్తి చేయడం, ప్రాంతీయ డైనమిక్స్‌లో గణనీయమైన మార్పును సూచిస్తుంది. భారతదేశం కేవలం సైనికపరంగా గెలవలేదు, నియమాలను తిరిగి రాసింది. ఆపరేషన్ సిందూర్ తో, వ్యూహాత్మక సంయమనం అంటే నిష్క్రియాత్మకత కాదని.. రెచ్చగొట్టబడినప్పుడు, అది అంతే స్థాయిలో భారీ ప్రతిస్పందనను అందించగలదని.. అందిస్తుందని భారతదేశం పొరుగు దేశానికి చూపించింది.

# మరో ఐదురోజులు వానలు

తెలంగాణలో ఐదు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. వర్షాల నేపథ్యంలో రాగల మూడురోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీలు తక్కువగా ఉండే అవకాశం ఉందని పేర్కొంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వడగండ్ల వానలు పడే అవకాశం ఉందని తెలిపింది. నల్గొండ, సూర్యాపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, యాదాద్రి భువనగిరి, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట జిల్లాల్లో ఈదురుగాలులతో వానలు పడుతాయని చెప్పింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. బుధవారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు పడే సూచనలున్నాయని పేర్కొంది. మంచిర్యాల, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం,



నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. 16న నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, రంగారెడ్డి, హైదరాబాద్, మల్కాజ్‌గిరి, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కొనసాగుతాయని హెచ్చరించింది. అలాగే, శని, ఆదివారాల్లోనూ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

## జైషే చీఫ్ మసూద్‌కు రూ.14కోట్ల ఎక్స్‌గ్రేషియా

అజార్‌కు రూ. 14 కోట్లు ఎక్స్‌గ్రేషియాగా ప్రభుత్వం తరఫున అందనుంది. మే 7వ తేదీ తెల్లవారుజామున పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని 9 ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం దాడి చేసింది. ఈ దాడిలో దాదాపు 100 మందికిపైగా మరణించినట్లు భారత్ వెల్లడించింది. అయితే ఈ దాడిలో మసూద్ అజార్ సోదరుడు అబ్దుల్ రవుఫ్ అజార్‌తో పాటు అతని ఇద్దరు బావలు మరణించారు. అయితే ఈ అబ్దుల్ రవుఫ్ అజార్ మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్‌గా భారత్ గతంలోనే ప్రకటించిన సంగతి తెలిసిందే. 1999లో ఇండియన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం హైజాక్ పథక రచనలో ఇతడు కీలక సూత్రదారి.

## రామప్పలో.. మదనికల మందహాసం

స్వాగతం పలికేందుకు పంచాయతీరాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) రామప్పకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రపంచ సుందరీమణులు పూజలను ఎల్ఈడి ద్వారా వీక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణం వద్ద తెలంగాణ సాహిత్య అకాడమీ, భాషా సాంస్కృతిక శాఖ ఆద్వర్యంలో కాకతీయ రాజుల పరిపాలన, చారిత్రాత్మక అంశాలను నృత్యరూపంలో కళాకారులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్‌పర్సన్ అలేఖ్య పుంజల ప్రదర్శించారు. మంత్రి వెంట ఫైనాన్స్ కమి షన్ రాష్ట్ర చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, అదనపు కలెక్టర్ చీమలపాటి మహేందర్‌జీ, ఏటూరునాగారం ఎఎస్‌పి శివమ్ ఉపాధ్యాయ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, జిల్లా అధికారులు ఉన్నారు. చారిత్రక ప్రసిద్ధిగాంచిన ఖిలా వరంగల్ కోటలో ప్రపంచ సుందరీమణులు బుధవారం సాయంత్రం సండి చేశారు. హన్మకొండలోని వేయి స్తంభాల దేవాలయాన్ని సందర్శించగా అక్కడ చిన్నారులు వారికి స్వాగతం పలికారు. దేవాలయ అర్చకులు పూజలు నిర్వహించి శాలువాలతో సన్మానించారు. అనంతరం ప్రపంచ సుందరీమణులు హన్మకొండ వేయి స్తంభాల దేవాలయం నుంచి పోలీసులు అత్యంత భారీ బందోబస్తు నడుమ ఖిలా వరంగల్ కోటకు రాత్రి 7.30 గంటలకు చేరుకోగా జిల్లా యంత్రాంగం స్వాగతం పలికింది. ఈ సందర్భంగా ప్రభుత్వం ఏర్పాటుచేసిన పసుపు మిర్చి, దర్రీస్, హస్త కళల పలు స్టాల్స్‌ను ప్రపంచ సుందరీమణులు సందర్శించి వాటి గురించి తెలుసుకున్నారు. అనంతరం ఖిలా వరంగల్ చరి త్ర, కాకతీయుల చరిత్ర, రుద్రమాదేవి, గణపతి దేవరాజుల చరిత్రపై వివరించగా ప్రపంచ సుందరీమణులు విని ముగ్ధులయ్యారు. ప్రపంచ కళలకు పుట్టినిల్లు ఓరుగల్లు అని రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ప్రపంచ సుందరీమణులు ఖిలా వరంగల్‌కు రాగా మంత్రి వారిని అభినందించారు.

## కర్రెగుట్టలో 31 మంది నక్సల్స్‌ను హతమార్చాం..: కేంద్ర హోం మంత్రి అమిత్ షా

కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దులోని కర్రెగుట్ట కొండలలో 21 రోజుల భారీ ఆపరేషన్‌లో 31 మంది నక్సలైట్లను భద్రతా దళాలు హతమార్చాయని ప్రకటించారు. ఈ ఆపరేషన్‌లో భద్రతా దళాలకు ఎటువంటి నష్టం లేదు. కర్రెగుట్ట కొండలు నక్సలైట్ల ప్రధాన కేంద్రంగా ఉండేవి. నక్సలిజాన్ని అంతం చేయడంలో భాగంగా భద్రతా దళాలు ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దులోని కర్రెగుట్ట కొండల (కెజిహెచ్) వద్ద నిర్వహించిన భారీ ఆపరేషన్‌లో 31 మంది నక్సల్స్‌ను హతమార్చాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా బుధవారం ప్రకటించారు. ఈ సందర్భంగా అమిత్ షా ఎక్స్ వేదికగా వివరాలు వెల్లడించారు. కఠినమైన వాతావరణం, కఠినమైన భూభాగంలో నిర్వహించిన 21 రోజుల ఆపరేషన్‌లో భద్రతా సిబ్బందిలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని షా పేర్కొన్నారు. సిఆర్‌పిఎఫ్, ఎస్‌టిఎఫ్, డిఆర్‌జి యూనిట్ల ధైర్యాన్ని ఆయన ప్రశంసించారు.

ఒకప్పుడు బలీయమైన నక్సల్స్ కోటగా ఉన్న కర్రెగుట్ట హిల్స్, బెటాలియన్ 1, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ తెలంగాణ స్టేట్ కమిటీ , సెంట్రల్ రీజినల్ కమాండ్ వంటి ప్రధాన నక్సల్స్ సంస్థలకు ఏకీకృత ప్రధాన కార్యాలయంగా పనిచేసింది. ఈ బృందాలు అధునాతన శిక్షణ, వ్యూహాత్మక ప్రణాళిక, ఆయుధ తయారీ కోసం ఈ స్థలాన్ని ఉపయోగించాయి. ఒకప్పుడు వామపక్ష తీవ్రవాద శక్తిని సూచించే కొండపై భారత త్రివర్ణ పతాకం ఇప్పుడు గర్వంగా ఎగురుతుందని పేర్కొంటూ ఈ ఆపరేషన్ ప్రాముఖ్యతను అమిత్ షా వివరించారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతిజ్ఞ చేసినట్లుగా మార్చి 31, 2026 నాటికి భారతదేశాన్ని "నక్సల్ రహితం"గా మార్చాలనే ప్రభుత్వ నిబద్ధతను ఆయన పునరుద్ఘాటించారు. "నక్సలిజంపై మన భద్రతా దళాలు చారిత్రాత్మక విజయాన్ని సాధించాయి, ధైర్యవంతులైన సిబ్బందిని వారి అసమాన ధైర్యసాహసాలకు నేను అభినందిస్తున్నాను" అని షా తెలిపారు. "మీ పరాక్రమానికి దేశం మొత్తం గర్విస్తోంది." దశాబ్దాల నాటి ఈ తిరుగుబాటుకు వ్యతిరేకంగా భారతదేశం చేస్తున్న పోరాటం స్థిరంగా, రాజీపడకుండా ఉంటుందని పౌరులకు హామీ ఇచ్చారు.

## చైనా ప్రభుత్వ మీడియాకు భారత్ ఝలక్ గ్లోబల్ టైమ్స్, షిన్హువాపై నిషేధం

న్యూ ఢిల్లీ - చైనా ప్రభుత్వ ఆధ్వర్యంలోని మీడియా సంస్థ గ్లోబల్ టైమ్స్‌కు చెందిన ఎక్స్ ఖాతాను భారత్ నిలిపివేసింది. ఆపరేషన్ సిందూర్ గురించి అసత్య సమాచారాన్ని ప్రచురిస్తుందని పేర్కొంటూ దానిని బ్లాక్ చేసింది. ఆ ఖాతాను ఓపెన్ చేయగానే అకౌంట్ విత్‌హెల్డ్ అని కనిపిస్తోంది. అలాగే మరో చైనా మీడియా సంస్థ షిన్హువా సామాజిక మాధ్యమ ఖాతాను కూడా నిలిపివేసింది. అంతేగాకుండా తుర్కియేకు చెందిన టీఆర్‌టీ వరల్డ్ ను ఎక్స్ అకౌంట్‌పై కూడా వేటు వేసింది. పహల్గాం ఉగ్రదాడికి ఆపరేషన్ సిందూర్‌తో భారత్ బలగాలు బదులు ఇచ్చాయి. పాక్‌లోని ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసిన సంగతి తెలిసిందే

ఇది ఇలా ఉంటే మన మిలిటరీ ఆపరేషన్‌పై గ్లోబల్ టైమ్స్ కవరేజ్‌ను ఉద్దేశించి చైనాలోని భారత దౌత్య కార్యాలయం ఇప్పటికే స్పందించింది. ఇకపై భారత్ అధికారులు ధృవీకరించిన వార్తలను మాత్రమే పోస్ట్ చేయాలని ఆ పత్రిక ఎడిటర్ ను కోరింది.

సమాచారాన్ని ప్రచురించే ముందు వాస్తవాలను ధ్రువీకరించుకోవాలని ఆ గ్లోబలర్ టైమ్ కు సూచించింది.

## బంగ్లా యవతితో పాక్ హై కమిషనర్ శృంగార లీలలు



ఇస్లామాబాద్ - ఇండియాలో ఉగ్రదాడులకు పాల్పడి భారత్ చేతిలో చావుదెబ్బ తిన్న పాకిస్థాన్ మరో వివాదంలో చిక్కుకుంది. బంగ్లాదేశ్‌లో పాకిస్థాన్ హైకమిషనర్‌గా వ్యవహరిస్తున్న సయ్యద్ అహ్మద్ మరూఫ్ వివాదం లో చిక్కుకున్నాడు. ఓ బంగ్లాదేశీ అమ్మాయితో ప్రైవేటుగా గడిపిన ఆయన అశ్లీల వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే సయ్యద్ అహ్మద్ హనీట్రాప్‌లో చిక్కుకున్నారన్న వార్తలు గుప్పుమనడంతో పాకిస్థాన్ అప్రమత్తమైంది. ఆయనను సెలవుపై వెళ్లాల్సిందిగా ఆదేశించింది. అయితే ఈ వివాదం బయటకు రాగానే అహ్మద్ మరూఫ్ మే 11న ఢాకా విడిచి వెళ్లిపోయినట్లు బంగ్లా మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఆయన దుబాయ్ మీదుగా ఇస్తామాబాద్ చేరుకున్నట్లు ప్రచారం సాగుతోంది. ఈ విషయమై బంగ్లాదేశ్ విదేశాంగ శాఖకు పాకిస్థాన్ హై కమిషన్ అధికారికంగా సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. మరూఫ్ స్థానంలో పాక్ డిప్యూటీ హైకమిషనర్ ఆసిఫ్ తాత్కాలికంగా హైకమిషనర్ బాధ్యతలు చేపట్టారు. కాగా, మరూఫ్‌కు సంబంధించిన కొన్ని వీడియోలు ఇటీవల నెట్టింట ప్రత్యక్షమయ్యాయి.

## మెదక్ జిల్లా ఎస్పీ చేతుల మీదుగా

## మెమొంటో అందుకున్న విద్యార్థులు



**మెదక్ ఈరోజు తెలంగాణ న్యూస్ మే 14**మెదక్ జిల్లా బుధవారం నాడు ఇందిరా గాంధీ స్టేడియం లో నిర్వహించిన స్పోర్ట్స్ జెర్సీ పంపిని కార్యక్రమంలో ముఖ్య అతిధిగా జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి హాజరుయ్యారు.ఈ సందర్బంగా జిల్లా ఎస్పీ .డి.ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఫూట్ బాల్ వుమెన్స్ లీగ్ కు సెలెక్ట్ అయ్యి నిజామాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు వెళ్తున్నా విద్యార్థులకు అభినంధనలు తెలియజేశారు. రాష్ట్రా స్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి క్యాంప్ కు సెలెక్ట్ కావాలని అన్నారు. స్పోర్ట్స్ ఆడడం వలన మంచి క్రమశిక్షణ కలిగి ఉంటారని, చెడు అలవాట్లకు దూరంగా ఉంటారని అన్నారు. చాలా మంది విద్యార్థులు చదువును మధ్యలో ఆపేసి చెడు అలువాట్లకు బానిసలవుతునరాని అన్నారు. కొంత మంధి ఉన్నత చదువులు చదివిన కూడా గ్రామలో కలిగా ఉండి సులభమైన మార్గంలో డబ్బును సంపాధించాలన్న ఆశతో బెట్టింగ్ మరియు ఆన్లైన్ గేమ్స్ కు అలవాటు పడి ప్రాణాలమీదకు తెచ్చుకుంటునారని అన్నారు. యువతను మరియు విద్యార్థులను ఎక్కువ మందిని స్పోర్ట్స్ ను ఆడేవిదంగా చొరవ చూపించాలని అన్నారు. తరవాత విద్యార్థులతో కలసి ఫూట్ బాల్ ఆడి, జెర్సీ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ దేవేందర్ రెడ్డి మరియు మెదక్ టౌన్ ఇన్స్పెక్టర్ నాగరాజు పిడి నాగరాజు మరియు కోచ్ లు విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్టీ పర్పస్ పనులను పరిశీలిస్తున్న

## కార్పోరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్.



**ఆల్విన్ కాలనీ ఈరోజు తెలంగాణ. మే 14**ఆల్విన్ కాలనీ 124 డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ లో రూ. 2 కోట్ల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జి.ఎచ్.ఎం.సి అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పీజేఆర్ నగర్ కాలనీలో నిర్మిస్తున్న మల్టి పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులలో భాగంగా స్లాబు నిర్మాణం పూర్తయిందన్నారు. స్లాబును మంచిగా క్యూరింగ్ చేయించాలని అధికారులకు తెలియ చేశారు. పీజేఆర్ నగర్ కాలనీ వాసుల చిరకాల కోరిక త్వరలోనే నెరవేరుతుందని, అందరికి ఆమోదయోగ్యమైన ఫంక్షన్ హాల్ ను అన్ని హంగులతో సకల సౌకర్యాలతో నిర్మిస్తామని కార్పొరేటర్ తెలియచతెలిపారు. ఫంక్షన్ హల్ పేద మధ్య తరగతి ప్రజలకు ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు ఉపయోగపడుతుందని తెలియచేశారు. ఫంక్షన్ హల్ లో వివాహాది శుభకార్యాలు, సమావేశాలు, సభలు, చిన్న చిన్న ఫంక్షన్ లు జన్మదిన వేడుకలు నిర్వహించుకునేందుకు వీలుగా ఫంక్షన్ హాల్ ఉపయోగపడుతుందన్నారు. ఫంక్షన్ హాల్ చిల్డ్రన్ పార్క్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, నాణ్యత ప్రమాణాలతో చేపట్టి ప్రజలకు త్వరలోనే అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎ.ఇ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, పోశెట్టిగౌడ్, యాదగిరి, అగ్రవాసు, ముజీబ్, మహేష్, రవీందర్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## రెచ్చిపోయిన చైన్ స్నాచర్స్

**హయత్ నగర్. ఈరోజు తెలంగాణ. మే 14** హైదరాబాద్ శివారులో చైన్ స్నాచర్ రెచ్చిపోయాడు. హయత్‌నగర్ పీస్ పరిధిలోని బొమ్మలగుడి సమీపంలోని హాతిగూడ కాలనీలో కిరాణా షాపులో ఉన్న మహిళ మెడలో ఉన్న పుస్తెల తాడు నంబర్ ప్లేట్‌లేని కారులో వచ్చి లాక్కెళ్లాడు. బాధితురాలు వెంటనే మరిది నిరంజన్‌కి ఫోన్ చేయడంతో అతడు హయత్ నగర్ చౌరస్తాలో కారును అడ్డగించాడు. నిందితులు అతడిపై దాడి చేసి పారిపోయినట్లు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## నేటి నుంచి 26 వరకు కాళేశ్వరంలో

## సరస్వతి పుష్కరాలు..!

## పుష్కరాలకు రూ.8 కోట్ల నిధులు

## మంజూరు చేసిన ప్రభుత్వం.



**హైదరాబాద్, ఈరోజు తెలంగాణ మే 14** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరంలో మే 15వ తేదీ నుంచి 26వ తేదీ వరకు సరస్వతి పుష్కరాలు జరుగనున్నాయి. ఎల్లుండి ఉదయం 5.44 గంటలకు సరస్వతీ పుష్కరాలను శ్రీ గురుమదనానంద సరస్వతి పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతి స్వామి ఘనంగా ప్రారంభించనున్నారు.ఇక, అదే రోజు సాయంత్రం ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా కాళేశ్వరం చేరుకోనున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఈ సందర్భంగా పుష్కర స్నానాలు ఆచరించిన తర్వాత కాళేశ్వరాలయాన్ని దర్శించుకోనున్నారు.ఇక, సరస్వతీ మాత విగ్రహం ఆవిష్కరణ, గోదావరి హారతి కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి 790 ప్రత్యేక ఆర్టీసీ బస్సులు ఈ పుష్కరాలను వెళ్లనున్నాయి. కాగా, పుష్కరాల కోసం పోలీసుల పటిష్ట భద్రతను ఏర్పాటు చేశారు. మూడు షిఫ్టుల్లో సుమారు 3500 మంది పోలీసుల విధులు నిర్వహించనున్నారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.

# మహోనీయ హాస్పిటల్ ప్రారంభం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**తుర్కయంజాల్ :మే 14 ఈరోజు తెలంగాణ** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మన్నెగూడ రహదారిపై మహొనియా హాస్పటల్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, ఆరుట్ల మాజీ సర్పంచ్‌హకొంగర విష్ణువర్ధన్ రెడ్డి, రాచర్ల వెంకటేష్, కోడూరి రమేష్, శ్రీనివాస్ నాయక్, ప్రజా ప్రతినిధులు, స్థానిక మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు హాజరై హాస్పటల్‌ను ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వైద్యసేవలు అందుబాటులో ఉండేలా నూతన హాస్పటల్‌లు ఏర్పాటు కావడం హర్షణీయమన్నారు. ప్రత్యేకంగా ఈ ప్రాంత ప్రజలకు అత్యవసర సమయంలో త్వరితగతిన వైద్యం అందేలా మహొనియా హాస్పటల్ ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానిక యువతికి ఉద్యోగావకాశాలు కల్పిస్తూ, సేవా దృక్పథంతో పనిచేయాలన్నారు. మహొనియా హాస్పటల్ మేనేజ్మెంట్ డైరెక్టర్లు డాక్టర్ సువర్ణ, డాక్టర్ భాస్కర్ , మాట్లాడుతూ..., హాస్పటల్‌లో 24 గంటలు అత్యవసర సేవలు, జనరల్ మెడిసిన్, ఆర్థో, గైనకాలజీ, పీడియాట్రిక్స్ వంటి విభాగాల్లో సేవలు అందించనున్నట్లు తెలిపారు. అధునాతన టెక్నాలజీ, అనుభవజ్ఞులైన వైద్యుల సహకారంతో ప్రజలకు



నాణ్యమైన వైద్యసేవలు అందించేందుకు తాము సిద్ధమని పేర్కొన్నారు.సామాన్య ప్రజలకు అందుబాటు ధరలతో, విశ్వసనీయ సేవలతో మహొనియా హాస్పటల్ ప్రజల్లో విశ్వాసం పొందేలా పనిచేస్తుందని తెలిపారు. ప్రజల సహకారంతో ఈ ఆసుపత్రిని ఈ ప్రాంతంలో ప్రముఖ వైద్యసంస్థగా తీర్చిదిద్దాలని సంకల్పించామని హాస్పటల్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ సిబ్బంది , స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో బహుజనులు అధిక సంఖ్యలో పాల్గొనాలి

**హైదరాబాద్. ఈరోజు తెలంగాణ. మే14**మే 20న దేశవ్యాప్త సమ్మెలో బహుజన కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలిలి ,బహుజన వామపక్ష కార్మిక సంఘాల జేఏసీ రాష్ట్ర సదస్సు పిలుపు,మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ బహుజన వామపక్ష కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈరోజు హైదరాబాద్ బాగ్ లింగంపల్లి,ఓంకార్ భవనం హైదరాబాద్ లో రాష్ట్ర సదస్సు నిర్వహించారు.ఈ సదస్సుకు బిఎల్ టీప్రధానయూ రాష్ట్ర కార్యదర్శి ఎస్ సిద్ది రాములు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఎ.ఐ.సి.టి.యు రాష్ట్ర అధ్యక్షులు తుడుం అనిల్ కుమార్ మాట్లాడుతు భారత బహుజన కార్మిక వర్గానికి రాజ్యాంగం కల్పించిన 44 రక్షణ చట్టాలను రద్దు చేసి కార్మిక వ్యతిరేక యాజమాన్య అనుకూల నాలుగు కోడ్ ల ను తెచ్చిన బిజెపి కేంద్ర ప్రభుత్వం అంబానీ, ఆదాని లాంటి స్వదేశీ, విదేశీ కార్పోరేట్ కంపెనీలకు లాభాల కోసం తెచ్చిన కార్మిక వ్యతిరేక 4 కోడ్ లను రద్దు చేయాలని,పబ్లిక్ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని కనీస వేతనాలు మరియుఉద్యోగ భద్రత కనీస కార్మిక చట్టాలు అమలు తదితర డిమాండ్స్ చేస్తూ మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో భారత బహుజన కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల్లోని ఔట్ సోర్సింగ్,కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని ఆలోపు సుప్రీంకోర్టు తీర్పుననుసరించి కనీస వేతనం రూ 26 అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఏఐసిటియు రాష్ట్ర నాయకులు కర్ర దానయ్య ,జి.శివాని, బి.ఎల్.టి.యు రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ , కె.హెచ్.పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కె.చంద్రశేఖర్ ప్రసాద్,టియుసిఐ రాష్ట్ర అధ్యక్షులు డి.రాజేష్,ఎఐఎఫ్



టియు ,రాష్ట్ర,నాయకులు,మల్లేష్,రాష్ట్ర,నాయకులు,యకయ్య,టీ,ఎఫ్ ,టీయూ,రాష్ట్ర,ప్రదాన కార్యదర్శి,యస్,ఖాలీల్,రాష్ట్ర ఉపాధ్యక్షులు,యదగిరి,టీ,యస్,కే,పి,యస్, రాష్ట్ర అధ్యక్షులు, మైలరం,జంగయ్య, రాష్ట్ర నాయకులు, గ్యార సాలయ్య,,యస్,ప్రభాకర్,కే,హెచ్,పి,యస్,రాష్ట్ర,నాయకులు,యం,వెంకటయ్య,టీ,వి,వి,యు,తెలంగాణ వ్యవసాయ వృతి దారుల సంఘం,రాష్ట్ర,అద్యక్షులు,డోలక్,యాదగిరి,పి,వి,కే,వి,రాష్ట్ర నాయకులు, శేక్ శావాలి,ఐ,ఎఫ్,టీయూ, జాతీయ నాయకులు, సునీత,ప్రగతీ శీల మహిళల సంఘం,రాష్ట్ర నాయకురాలు,మేకల రాజేందర్,గంగా శంకర్,బహుజన మున్సిపల్ యూనియన్, రాష్ట్ర నాయకులు, బి,జగదీష్, యస్, డి,సైయ్యద్,తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక రాష్ట్ర నాయకులు, కళాకారులు పాటల ద్వారా ఉత్తేజపరిచారని మాట్లాడుతూ అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం కోసం సమగ్ర రక్షణ చట్టాలను చేయాలని డిమాండ్ చేయాలని,బిజెపి కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కనీస వేతనం రూ,30,000,అమలు చేయాలని.ఇ,పి,ఎఫ్,పెన్షన్,15000/-ఇవ్వాలని, బీడీ పరిశ్రమ పై కేంద్ర ప్రభుత్వం విధించినా,ఆంక్షలు ,జి,యస్, టీ,కోప్టా చట్టం ను రద్దు చేయాలని, అన్ని కాస్టలీ, ప్రభుత్వ శాలల్లో ఔట్ సోర్సింగ్ కార్మికులను పరిమినెంట్ చేయాలని వారు డిమాండ్ చేశారు.

# కెసిఆర్ రాజకీయ రిటైర్మెంట్

# త్వరలోనే ప్రకటించనున్నారు...

## కేటీఆర్ కు అప్పగించే

## యోచన..

**హైదరాబాద్ ఈరోజు తెలంగాణ మే 14**తెలంగాణ 2023 ఎన్నికలలోబి ఆర్ ఎస్ పార్టీ ఓటమిని ఎదుర్కొన్న నాటి నుండి పార్టీ అధినేత కెసిఆర్ రాజకీయాలకు దూరంగా ఉన్నది తెలిసిందే, తాత్కాలికంగా కెసిఆర్ నిర్ణయం మేరకు కొన్ని రోజులపాటు రెస్ట్ తీసుకుంటున్నట్లు విశ్వాసనీయ సమాచారం, కేవలం ఫామ్ హౌస్ లో మాత్రమే పరిమితమయ్యారు, అక్కడి నుండే పార్టీ బాధ్యతలను బీఆర్ఎస్ బరువును కేటీఆర్ చేతులు పెట్టనున్నట్లు సమాచారం, నాటి నుండి పార్టీ పూర్తిస్థాయి రాజకీయ హామీలను కేటీఆర్ నడుపుతున్నట్లు తెలిసిందే, అలాగే ఇటు కేటీఆర్ తో పాటుగా అటు పార్టీలో సీనియర్ నాయకుడు, తెరాస ఆవిర్భావం నుండి కేసీఆర్ కు కుడి భుజం గా నిలిచిన హరీష్ రావు సైతం పార్టీ వ్యవహారాలను చక్కపెడుతున్నారు. ఇలా ఒకపక్క కేటీఆర్, మరోపక్క హరీష్ బిఆర్ఎస్ పార్టీకి అనధికారిక అధినేతలుగా ముందుండి



నడిపిస్తున్నారు.

అయితే బిఆర్ఎస్ పార్టీకి కేసీఆర్ తరువాత స్థానం ఎవరిదీ అనే ప్రశ్న తరచూ కేటీఆర్, హరీష్ ల మధ్య నడుస్తూనే ఉంటుంది. అయితే నేడు ఈ ప్రశ్నకు హరీష్ స్పష్టమైన జవాబిచ్చారు. బిఆర్ఎస్ పార్టీలో మీడియాలో ప్రచారమవుతున్న మాదిరి మా మధ్య విభేదాలేమి లేవని, తానెప్పుడూ కేసీఆర్ మాటను తూచా తప్పకుండ పాటించే ఒక పార్టీ కార్యకర్తనే అంటూ బదులిచ్చారు.అలాగే నేను ఎప్పుడు కూడా కేసీఆర్ గీసిన గీత దాటను, కేసీఆర్ తీసుకున్న ఏ నిర్ణయానికైనా నేను పూర్తి మద్దతిస్తాను అంటూనే కేసీఆర్ తరువాత పార్టీ బాధ్యతలను ఆయన తనయుడు కేటీఆర్ కు అప్పగిస్తే తానూ ఖచ్చితంగా స్వాగతిస్తాను అంటూ స్పష్టమైన జవాబు చెప్పారు.అయితే హరీష్ చేసిన ఈ వ్యాఖ్యలతో త్వరలో కేసీఆర్ రాజకీయ రిటైర్మెంట్ ప్రకటించబోతున్నారా.? తన రాజకీయ వారసుడిగా కేసీఆర్ తనయుడు, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు పార్టీ పగ్గాలు అప్పగించనున్నారా.? అంటూ వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. అయితే ఇప్పటికే పార్టీలో ఆదిశగా చర్చలు కూడా జరిగిపోయాయని, హరీష్ వ్యాఖ్యలతో ఈ ఊహాగానాలకు సమాధానం దొరికినట్లయ్యినట్లయ్యింది.

# ఇల్లు అమ్ముకొని లక్షలు పంచుకున్నారు

## తల్లిదండ్రులను వదిలించుకున్న కొడుకులు...

## ఆలయంలో తలదాచుకుంటున్న వైనం...

## న్యాయం చేయాలని ఆర్డీవోకు వినతి పత్రం..

**రంగారెడ్డి మే 14 ఈరోజు తెలంగాణ** జీవిత చరమాంకంలో అండగా ఉంటారనుకున్న కొడుకులు తల్లిదండ్రులను రోడ్డుపాలు చేశారు, కూతురు ఉందనే నమ్మకంతో తల్లిదండ్రులు కరుణించగా ఆమె కరుణించకపోతే చివరకు ఆమె సైతం సోదరులతో చేతులు కలిపిన వైనం ఇలా ఉంది,వారందరూ కలిసి ఇంటిని అమ్మేసి తల్లిదండ్రులను బయటకు గెంటేశారు. ఈ ఘటన నార్సింగి మున్సిపాలిటీ కేంద్రంలో వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. రంగుల కొమరయ్య, లక్ష్మమ్మకు ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు. కొమరయ్య రంగులు వేసే పనిచేసి నార్సింగిలో 150 గజాల్లో ఇంటిని నిర్మించుకుని పిల్లలను పెంచి పెద్ద చేసి వారందరికీ వివాహాలు చేశారు.

అయితే ఇంటిని కుమారులు, కూతురు కలిసి ఇటీవల రూ.60 లక్షలకు అమ్మేసి ముగ్గురు రూ. 20 లక్షల చొప్పున పంచుకున్నారు. తర్వాత తల్లిదండ్రులను భారంగా భావించి ఇంట్లో నుంచి గెంటేశారు. దీంతో దిక్కుతోచని స్థితిలో గ్రామంలోని లక్ష్మమ్మ ఆలయ ఆవరణలో నివసిస్తున్నారు. కుమారులు, కూతురు స్థానికంగానే ఉన్నా వారికి అన్నం పెట్టడం లేదు. దాంతో వారం రోజులుగా



ఆలయం చుట్టు పక్కల వారి ఇళ్లకు వెళ్లి అడుక్కు తింటున్నారు.ఆర్డీఓకు ఫిర్యాదు చేశారు,
స్థానిక మాజీ కౌన్సిలర్ ఉషారాణి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లక్ష్మీబాయితో కలిసి కొమరయ్య రాజేంద్రనగర్ ఆర్డీఓ వెంకట్‌రెడ్డికి మంగళవారం ఫిర్యాదు చేశారు. తనకు వచ్చే రూ. 2వేల పింఛన్ రూ.5 వేలు అవుతుందని, సంతకం పెట్టాలని తీసుకెళ్లి తనను మోసం చేశారని కొమరయ్య ఆర్డీఓతో రోధిస్త చెప్పాడు. తన ఇంటిని తిరిగి ఇప్పించాలని, తమను ఆదుకోవాలని కోరారు.

ఈరోజు తెలంగాణ
ప్రజల ఆయుధం..

గురువారం 14 మే 2025

## ఎడిటోరియల్

# సనాతన ధర్మంలో- విమోచన మార్గం

క్రీ.పూ. 6వ శతాబ్దంలో ఆవిర్భవించిన మతాలలో బౌద్ధం) అత్యంత ప్రాముఖ్యతను కలిగివుంది. ఇది మతం కాదు, జీవన విధానం. ఇంకా చెప్పాలంటే ఇది మానవీయ మత సంస్కరణవాదం అని చెప్పవచ్చు. భారతదేశంలో మానవత్వాన్ని ప్రబోధించి, సమానత్వాన్ని చాటిన బౌద్ధానికి ఆద్యుడు సిద్ధార్థుడుగా పిలవబడుతున్న గౌతమ బుద్ధుడు. సిద్ధార్థుడు క్రీ.పూ. 563లో కపిలవస్తు నగర సమీపంలోని లుంబిని వద్ద జన్మించాడు. తండ్రి శుద్ధోధనుడు, తల్లి మాయాదేవి. సిద్ధార్థుడు పుట్టిన తరువాత తల్లి మరణించడంతో సవతి తల్లి ప్రజాపతి గౌతమి చేతుల్లో పెరిగాడు.అందుకే అతడిని గౌతముడు అంటారు. ఒక రోజు బుద్ధుడుదారిలో ప్రయాణిస్తుండగా ముసలివాడిని, రోగిని, శవాన్ని, సన్యాసిని చూసి అంతర్మథనం చెందాడు. అనంతరం అతడికి దేహం అశాశ్వతమని, ప్రాపంచిక సుఖాలను వదిలి తన 29వ ఏట మహాభినిష్క్రమణం చేశాడు. గయలో బోధి వృక్షం కింద జ్ఞానోదయం పొందే వరకు తపస్సు చేశాడు. గౌతమ బుద్ధుడికి జ్ఞానోదయమైన రోజుగా బుద్ధ పౌర్ణమి గుర్తించబడుతుంది. ప్రతి ఏటా ఆ రోజు బౌద్ధులు బుద్ధుని బోధనలు చదవుతారు. వైదిక మతంలోని అణచివేత నుంచి దళిత, పీడిత, అట్టడుగు వర్గాలను విముక్తి చేశాడు. స్త్రీ, పురుషులిద్దరిని సమానంగా చూసాడు. సామ్యవాద విలువలతో సమాజాన్ని విప్లవీకరించాడు. బుద్ధుని ఉపదేశంలో నాలుగు గొప్ప సత్యాలున్నాయి. అవి లోకం దుఃఖమయం, దుఃఖానికి మూలం కోరిక, కోరికను నివారించడం ద్వారా దుఃఖాన్ని నివారించవచ్చు, అష్టాంగ మార్గాన్ని అనుసరించడం ద్వారా కోరికలను నివారించవచ్చన్నాడు. అష్టాంగ మార్గంలో సరైన దృష్టి, సరైన ఆలోచన, సరైన వాక్కు, సరైన క్రియ, సరైన జీవనం, సరైన సాధన, సరైన స్మృతి, సరైన ధ్యానం వంటి ఎనిమిది శాస్త్రీయ పరిష్కారాలు చూపాడు. వీటిని చక్కగా ఆచరించడం ద్వారా సంపూర్ణ విశ్వమానవుడిగా మారగలం. ఇవి నేటికీ ఆచరణీయమైనవి. మానవ విలువలు కలిగిన బౌద్ధం అశోకుడు వంటి గొప్ప రాజుల ఆదరణకు నోచుకొన్నది.దీంతో సామాన్య జనులకు దగ్గరైంది. బుద్ధుడు సరళమైన తాత్వికత, ఆచరణాత్మక విధానాలు భారతదేశంలోపాటు ప్రపంచాన్ని ప్రభావితం చేసాయి. బౌద్ధం చైనా, జపాన్ లాంటి దేశాల్లో ఇప్పటికీ గొప్ప ఆదరణ పొందుతోంది. బౌద్ధం ముఖ్యంగా మతరంగాన్ని విప్లవీకరించింది. అర్థం లేని కర్మకాండలు, మూఢనమ్మకాలు, జంతుబలులతో భ్రష్టుబట్టిన మతాన్ని సంస్కరించి నైతికతను, మానవీయ విలువలను జోడించింది. భారతదేశంలో అనాదిగా పాతుకుపోయిన కులవ్యవస్థ, అంటరానితనం, అస్పృశ్యత అనే అనాగరిక శిక్షల నుంచి సమాజానికి విముక్తి కలిగించింది. బౌద్ధం భారతీయ చరిత్ర, సంస్కృతిని కూడా ప్రభావితం చేసింది. సామాన్య ప్రజలకు చేరువయ్యే క్రమంలో పాళీ వంటి ప్రజల భాషలలో సాహిత్యాన్ని ప్రోత్సహించింది. బౌద్ధం గొప్ప వాస్తు శిల్పకళలను ప్రోత్సహించింది. బౌద్ధం సామాన్య ప్రజల విశ్వాసాలను ఆచారాలను తనలో కలుపుకుంటూ సాంస్కృతిక సమైక్యతకు దోహదంచేసింది. ఇప్పుడు భారతదేశం బోధిస్తున్న వసుధైక కుటుంబానికి నాంది పలికింది. బౌద్ధం వర్ణవ్యవస్థలోని కాఠిన్యాన్ని తగ్గించి దళిత, పీడిత వర్గాల పరిస్థితి మెరుగయ్యేందుకు దోహదపడింది. అందుకే ఇది సనాతన ధర్మానికి అభిముఖంగా నిలిచిన పురాతన మానవీయ ధర్మం.నేడు కులతత్వం, మతతత్వం పెరిగిపోతున్న భారతదేశంలో బౌద్ధ జీవన విధానం అనుసరణీయం. మరోవైపు మతం, ప్రాంతం, జాతుల మధ్య కొట్టుమిట్టాడుతున్న ప్రపంచానికి కూడా బుద్ధుని ప్రవచనాలు అవసరం. గౌతమ బుద్ధుడు అనగానే అందరికీ ప్రశాంతమైన ముఖం కళ్ల ముందు కనబడుతుంది. అందుకే మానసిక నిపుణులు సైతం ఇంట్లో గౌతమ బుద్ధుని ఫోటో పెట్టుకోవాలని చెబుతుంటారు. ఇక బుద్ధుడు చెప్పిన ప్రతీ మాట ఇప్పటికీ మన జీవితాలను నడిపించే ఒక పాఠంగా మారింది. ఏ పని చేసినా మనస్సాక్షిగా చేయాలని చెప్పాడు. అప్పుడే వారు తమ ఆలోచనలు, భావోద్వేగాలు, పనులు గురించి స్పష్టంగా తెలుసుకోగలుగుతారు. జీవితంలో ఏదీ శాశ్వతం కాదని బుద్ధుడు ఆనాడే చెప్పాడు. కావున మనుషులపై ఈర్ష్యా, ద్వేషంను వీడాలి. అహంకారం మనిషి పతనానికి కారణమని, అహాన్ని వదిలిన రోజే నిజమైన విజయాన్ని సాధించినట్లనే శాస్త్రీయతను బుద్ధుడు బోధించాడు. జీవితంలో మార్పు సహజమనే నిజాన్ని గుర్తించినప్పుడు దుఃఖం అనే మాటకు చోటే ఉండదన్నాడు. ఈ అంతః సూత్రం తెలియక కోట్లాది ప్రజల సమస్యలతో సతమతమవుతున్నారు. అంగీకరించడం, వదిలిపెట్టడం అనే వాటిని అలవాటుగా మార్చుకొన్నప్పుడే ముందుకు పోతామని బుద్ధునీ సూక్తులు చెబుతున్నాయి. ఆయన బోధనల్లో మరో ప్రధానమైన అంశం అందరి పట్ల సానుభూతి, దయ కలిగి ఉండడం. ఇలాంటి వారు ఎదుటి వారిని ఇబ్బందిపెట్టరు, తమను తాము ఇబ్బందులకు గురి చేసుకోరు. తమ విముక్తికి ధర్మబద్ధ పోరటం చేయాలనీ పిలుపునిచ్చాడు. భౌతిక సుఖాలపై వ్యామోహాలను వీడిన రోజే మనిషికి మానసిక ప్రశాంతత లభిస్తుందనే తాత్వికతను బుద్ధుడు తెలిపాడు. ఇలా ప్రకృతిలోని సైన్స్‌ను చాలా చక్కగా చెప్పాడు. బుద్ధి జీవిగా మారాలంటే బుద్ధుని బోధనలు తెలుసుకోవాల్సిందే, ఆచరించాల్సిందే. చివరగా బుద్ధుడు దేవుడు కాదు, ఆయనది మతమూ కాదు, తనది ఆధ్యాత్మిక వాదం అంతకన్నా కాదు. బుద్ధుడు.. ఒక సంపూర్ణ మానవుడు, మానవుల దుఃఖ నిర్మూలన కోసం సంఘాన్ని కట్టి, అంధకారంలో వున్న మనందరి కోసం మార్గదాతగా, దీప స్తంభమై నిలిచిన వైతాళికుడు. ఆయన మనకు ఒక హేతుబద్ధమైన జీవన విధానం అందించాడు. బుద్ధుడి మార్గంలో నడవడం అంటే బుద్ధుడిని సజీవంగా నిలిపి ఉంచడమే.

# కాల్పుల విరమణ వ్యూహమా? ఒత్తిడినా?




పహల్గాం ఉగ్రదాడి భారతదేశ ప్రజల హృదయాలను తీవ్రంగా గాయపరిచింది. అమాయకులైన పర్యాటకులను మతం పేరు అడిగి మరీ చంపిన విధానాన్ని దేశం జీర్ణించుకోలేకపోయింది. దేశవ్యాప్తంగా ఆందోళనలు, ఆవేదనలు వెల్లువెత్తాయి. ఈ దాడికి ప్రతిగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' ఉగ్రవాద స్థావరాలపై సంచలనాత్మక ప్రతీకార చర్యగా నిలిచింది. శత్రు శిబిరాల్లోని వందకు పైగా ఉగ్రవాదులను (%ఱఅఎఋ జం జూఋఎఱర్ఘఱ ఋతీ%) మట్టుబెట్టడం ద్వారా భారత సైన్యం తమ నిపుణతను, ధైర్యాన్ని మరోసారి నిరూపించింది. ఉగ్రవాదాన్ని ఎదుర్కొనే క్రమంలో కుల, మత, ప్రాంతాలకు అతీతంగా దేశ ప్రజలు ఒక్కటైన తీరు, రాజకీయాలను వీడి ఏకమైన నాయకుల ప్రవర్తన, ప్రతి భారతీయుడి గుండె చప్పుడులో ఉగ్రవాదాన్ని అణచివేయాలనే ఆకాంక్ష, అన్ని కలిసి దేశంలో జాతీయ చైతన్యాన్ని రగిలించాయి.
కానీ, పరిస్థితి ఇక్కడితో ఆగలేదు. సరిహద్దుల్లో పాకిస్తాన్ (%ఱఅఎఋ జం జూఋఎఱర్ఘఱ ఋతీ%) కాల్పులకు తెరలేపింది. పాకిస్తాన్ ప్రతీ ఒక్క దాడికి భారత సైన్యం అనూహ్య ధైర్యంతో, సమర్థవంతంగా బదులిచ్చింది. ఈ పరిణామాల వల్ల రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు ఉధృత స్థాయికి చేరాయి. ఈ పరిణామాలు ఇలాగే కొనసాగితే, రెండు అణ్వాయుధ దేశాల మధ్య యుద్ధం తప్పదేమోననే భావన అంతర్జాతీయంగా ఆందోళన వెల్లువెత్తాయి. ప్రపంచంలోని దేశాలన్నీ భారత్ –పాకిస్తాన్ మధ్య నెలకొన్న ఈ ఉద్రిక్తతలు ఎంతవరకు వెళతాయేమోనని ఆందోళన చెందాయి. ఇటువంటి ఉద్విగ్న వాతావరణంలో 'కాల్పుల విరమణ' అనే ప్రకటన ఒక్కసారిగా వినిపించడం దేశప్రజలకు ఆశ్చర్యాన్ని కలిగించింది. ఇది భారత్ తీసుకున్న వ్యూహాత్మక నిర్ణయమా? లేక అంతర్జాతీయ ఒత్తిడికి స్పందనగా వచ్చిన ఫలితమా? అనే సందేహాలు, అనుమానాలు దేశ మొత్తం విస్తరించాయి. దేశ ప్రజలలో నెలకొన్న ఈ సందేహాలను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ట్వీట్ మరింత బలపరిచింది. ఆయన ట్వీట్ కాల్పుల విరమణలో అమెరికా పాత్ర ఉందన్న ఊహాగానాలకు ఊపునిచ్చింది. అమెరికా అధినేత ఈ పరిణామాల్లో భాగం కావడం అనుమానాలకు తావిస్తోందని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలో 2025 మే 12న, భారత్ పాకిస్తాన్ మధ్య డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డిజిఎంఒ) స్థాయిలో హాట్‌లైన్ ద్వారా కీలక చర్చలు జరిగాయి. ఈ చర్చలలో ప్రధానంగా చర్చించబడిన అంశాలు, పూర్తి కాల్పుల విరమణ: లైన్ ఆఫ్ కంట్రోల్ వద్ద రెండు దేశాలు కాల్పులు జరగకుండా పరస్పర అంగీకారానికి వచ్చాయి. సైనికుల తగ్గింపు: సరిహద్దు, ముందస్తు ప్రాంతాలలో సైనికుల సంఖ్యను తగ్గించే చర్యలను వెంటనే అంగీకరించారు. శాంతి, స్థిరత్వం: పరస్పర శాంతి, స్థిరత్వాన్ని కాపాడేందుకు, ఎటువంటి శత్రుత్వ చర్యలు లేకుండా ముందుకు సాగాలని నిర్ణయించారు.
ఈ చర్చలు, 2025 మే 10న ప్రారంభమైన కాల్పుల విరమణ ఒప్పందాన్ని కొనసాగించేందుకు, సరిహద్దు ప్రాంతాలలో శాంతిని పునరుద్ధరించేందుకు కీలకంగా ఉన్నాయి. అయితే, ఈ డిజిఎంఒల చర్చల తర్వాత కొన్ని గంటల్లోనే, లైన్ ఆఫ్ కంట్రోల్ వద్ద కాల్పులు జరిగాయనే వార్తలు కొన్ని వచ్చాయి. భారత్, పాకిస్తాన్ కాల్పుల విరమణ ఉల్లంఘించిందని ఆరోపించింది. అయితే, ఈ ఆరోపణలను పాకిస్తాన్ ఖండించింది. ప్రస్తుతం పరిస్థితి సున్నితంగా ఉంది, రెండు దేశాలు పరస్పరం శాంతిని కాపాడేందుకు చర్చలు కొనసాగిస్తున్నాయి. ఈ చర్చలు మొదటి దశ మాత్రమే.భారత్–పాకిస్తాన్ మధ్య జరిగిన చర్చలు, రెండు దేశాల మధ్య మారుతున్న దృక్పథానికి సంకేతంగా భావించవచ్చు. ఈ చర్చలు ఒక సానుకూల సంకేతంగా కనిపిస్తున్నా వీటి వెనక దాగిన మౌలిక ఉద్దేశం ఏమిటో స్పష్టంగా తెలియడం లేదు. యుద్ధ వాతావరణం నుండి చర్చల దశకు జరిగిన ఈ మార్పు ఒక ఊరట నిచ్చే అంశమే. అయితే, ఈ మార్పు తాత్కాలిక శాంతికి సంకేతమా? లేక దీర్ఘకాలిక సుస్థిరతకు మార్గనిర్దేశమా? అనే ప్రశ్నలకు స్పష్టత రావాల్సి ఉంది. ఇక్కడే మన భారత ప్రధాని నరేంద్ర మోడీ జాతిని ఉద్దేశించి చేసిన ప్రసంగం ప్రాధాన్యతను సంతరించుకుంది.2025 మే 12న జాతిని ఉద్దేశించి ప్రసంగించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఇటీవల పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిపై తీవ్రంగా స్పందించారు. ఆ దాడిలో అమాయక ప్రజల ప్రాణాలు పోవడం దేశాన్ని కలిచివేసిందని పేర్కొన్నారు. దానికి ప్రతిగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయవంతమైందని, భారతదేశ సైనికుల వీరత్వానికి నిదర్శనమని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుందని, భవిష్యత్తులో కూడా దేశ భద్రతకు భంగం కలిగించే శక్తులపై భారత్ తగిన తీరులో స్పందిస్తుందని హెచ్చరించారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తే పాకిస్తాన్ కఠిన పరిణామాలకు సిద్ధంగా ఉండాలని మోడీ స్పష్టంగా హెచ్చరించారు. శాంతి కోసం మన ప్రయత్నం కొనసాగుతుంది, కానీ దేశ భద్రతకు భంగం కలిగించే ఎవ్వరినీ విడిచిపెట్టం అనే ప్రధాని మోడీ సందేశం ఒక వైపు శాంతికి మద్దతు ఇస్తూనే, మరోవైపు దేశరక్షణ విషయంలో ఏ మాత్రం వెనక్కి తగ్గబోమనే సంకేతాన్ని ప్రపంచానికి చాటి చెప్పింది. శాంతికి మద్దతు, భద్రత విషయంలో రాజీ లేదు అనే ప్రధాని సందేశం మలిదశ చర్చలకు గట్టి పునాది వేసిందని చెప్పవచ్చు. ఈ మొత్తం పరిణామాలను సమగ్రంగా విశ్లేషిస్తే, కాల్పుల విరమణ వెనక వ్యూహాత్మక స్పష్టత ఉందా? లేక అంతర్జాతీయ ఒత్తిడికి లోబడి తీసుకున్న తాత్కాలిక నిర్ణయమా? అనే సందేహం ప్రజల మనసుల్లో ఇంకా మిగిలే ఉంది. శాంతి అత్యవసరం అయినా, అది స్థిరంగా నిలవాలంటే స్పష్టమైన దిశానిర్దేశం, బలమైన కార్యాచరణ అవసరం. శాంతి పేరుతో మౌనంగా తలవంచడం భవిష్యత్‌కి ప్రమాదకరంగా మారవచ్చు. శాశ్వత శాంతికి ధైర్యవంతమైన నిర్ణయాలు, ప్రజల రక్షణను కేంద్రీకరించిన వ్యూహం అవసరం. ప్రపంచ ఒత్తిడుల కంటే దేశ భద్రతే ప్రథమ లక్ష్యం కావాలి. యుద్ధం ఉపశమనం ఇవ్వదు, కానీ శాంతి నిలబడాలంటే దానిని భంగం చేసే శక్తులకు భయం కలిగించే సామర్థ్యం మనకు ఉండాలి. బలహీన దేశాల శాంతి ఎప్పుడూ దాడుల అంచులపై నడిచిందని, శాంతి కోసం మూల్యం చెల్లించాల్సి వచ్చిందని చరిత్ర చెబుతుంది. అందుకే, శాంతిని మాటలతో కాదు, శక్తితో రక్షించాలి. శత్రువు మనపై దాడికి ముందు పది మేరలు ఆలోచించాలంటే, మన దగ్గర అగ్ని పేటిక ఉందనే భయం ఉండాలి. %–% అది అణ్వాయుధం కావచ్చు, అధునాతన సైనికశక్తి కావచ్చు, అంతర్జాతీయ మద్దతు కావచ్చు. కనికరం లేకుండా ఉగ్రవాద దేశాలకు ఇవ్వవలసిన సందేశం ఒకటే: 'మన దేశాన్ని తాకడమంటే చితిమంటకు ఆహ్వానం' పలకడమని. జై భరత మాత.

# పిఒకె మనకు దక్కుతుందా?

పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను తిరిగి సాధించుకోవాలన్న పట్టుదలతో భారత ప్రభుత్వం ఉంటోంది. పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను) అప్పగించడం మినహా మరో విషయం లేదని, అంతకు మించి మాట్లాడేది లేదని స్పష్టం చేసింది. కశ్మీర్ సమస్య పరిష్కారానికి మధ్యవర్తిత్వం వహిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చొరవ చూపించినా దానికి భారత్ ఒప్పుకోవడం లేదు. ఇందులో ఎవరి మధ్యవర్తిత్వాన్ని కోరుకోవడం లేదని కరాఖండీగా చెప్పింది. చారిత్రాత్మకంగా ఒకప్పుడు కశ్మీర్ రాచరిక రాష్ట్రంలో భాగమైన పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పిఒకె)ను 1947లో పాకిస్థాన్ చట్టవిరుద్ధంగా ఆక్రమించింది. 1947లో భారతదేశం స్వాతంత్ర్యం పొందినప్పుడు భారతదేశంలో లేదా పాకిస్థాన్‌లో చేరడం లేదా స్వతంత్రంగా ఉండటం అనే ఎంపికకు పాక్ ఆక్రమిత కశ్మీర్‌కు బ్రిటిష్ వారు అవకాశం కల్పించారు. ఆ సమయంలో జమ్మూకశ్మీర్ పాలకుడు మహారాజు హరిసింగ్ స్వతంత్ర రాజ్యంగా ఉండాలనే హోదాను ఎంచుకున్నారు. అయితే 1947లో పూంచ్‌లో హరిసింగ్ ఆ ప్రాంత రైతులపై విధించిన శిక్షాత్మక పన్నుల కారణంగా తిరుగుబాటు తలెత్తింది. అదే సంవత్సరం అక్టోబర్‌లో వాయువ్య సరిహద్దు ప్రావిన్స్‌కు చెందిన వేలాది మంది పష్తున్ గిరిజనులు మహారాజా పాలన నుంచి జమ్మూకశ్మీర్‌కు విముక్తి కల్పించాలన్న లక్షంతో పాకిస్తాన్ సైన్యం మద్దతుతో పోరాటం సాగించారు. పరిస్థితిని అదుపు చేయడంలోమహారాజా హరిసింగ్ సైన్యం విఫలమైంది. ఫలితంగా తిరుగుబాటుదారులు పూంచ్ జిల్లాలో ఎక్కువ భాగాన్ని తమ అధీనంలోకి తెచ్చుకున్నారు. ముజఫరాబాద్, బారాముల్లాలను స్వాధీనం చేసుకోవడంలో విజయం సాధించారు. ఇక చేసేదిలేక భారత ప్రభుత్వ సహాయాన్ని మహారాజా కోరారు. దానికి భారత ప్రభుత్వం ఒక షరతు విధించింది. భారతదేశంలో జమ్మూకశ్మీర్ విలీనం ఒప్పందానికి అంగీకరిస్తూ సంతకం చేయాలని సూచించింది. దాంతో మహారాజు హరిసింగ్ అంగీకరించారు. జమ్మూకశ్మీర్ రక్షణ, విదేశాంగ వ్యవహారాలు, కమ్యూనికేషన్ నియంత్రణను భారత ప్రభుత్వానికి అప్పగించారు. దీంతో భారత్, పాకిస్తాన్ మధ్య యుద్ధం సంభవించింది. ఫలితంగా రెండు ప్రాంతాలపై స్థిరనియంత్రణ లభించింది. పాకిస్తాన్ మద్దతుగల తిరుగుబాటుదారుల ప్రభావంలో ఉన్న ప్రాంతం పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్‌గా ఇప్పుడు పిలవబడుతున్నది. పేరుకే స్వయం పరిపాలనా ప్రాంతంగా ఉన్న ఈ ప్రాంతాన్ని పాకిస్తాన్ పరిపాలిస్తోంది. పాకిస్తాన్ ఈ ప్రాంతాన్ని ఆజాద్ కశ్మీర్‌గా వ్యవహరిస్తోంది. దీనికి సరిహద్దులుగా ఉత్తరాన గిల్గిట్



బల్టిస్థాన్ (గిల్గిట్ బల్టిస్థాన్ ఆజాద్ కశ్మీర్‌లో భాగం కాదు). దక్షిణాన పాకిస్తాన్ పంజాబ్, పశ్చిమాన ఖైబర్ పఖ్తూన్‌క్వాలు ఉన్నాయి. తూర్పు వైపున జమ్మూకశ్మీర్ ఉంది. ఈ రెండింటి మధ్య నియంత్రణ రేఖ (ఎల్ఒసి) ఉంది. ఇది భారత, పాకిస్తాన్ మధ్య వాస్తవ సరిహద్దుగా పనిచేస్తుంది. భౌగోళికంగా ఈ భూభాగం మొత్తం వైశాల్యం 13,297 కి.మీ (5134 చదరపు మైళ్లు). ముజఫరాబాద్ నగరం దీని రాజధాని. 2017 జాతీయ జనాభా లెక్కల ప్రకారం మొత్తం జనాభా 40,45,366. దాదాపు జనాభా అంతా ముస్లింలే. పిఒకెలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఉంది. అధ్యక్షుడు రాజ్యాంగబద్ధమైన దేశాధినేత కాగా, ప్రధాన మంత్రి, మంత్రుల మండలి మద్దతుతో కార్యానిర్వాహకత్వం వహిస్తారు. ఏకసభ లెజిస్లేటివ్ అసెంబ్లీ ప్రధాన మంత్రి, రాష్ట్రపతి ఇద్దరినీ ఎన్నుకుంటుంది. స్వంత సుప్రీం కోర్టు, హైకోర్టు ఉన్నాయి. అయితే పాకిస్తాన్ ప్రభుత్వ కశ్మీర్ గిల్గిత్ బాల్టిస్థాన్ వ్యవహారాల మంత్రిత్వశాఖ, పాకిస్థాన్ ప్రభుత్వానికి, పిఒకె ప్రభుత్వానికి మధ్య అనుసంధానంగా పనిచేస్తుంది. అయితే దీనికి పాకిస్తాన్ పార్లమెంట్‌లో ప్రాతినిధ్యం లేదు. పిఒకెలోని ఉత్తరభూభాగం తరచుగా తీవ్ర భూప్రకంపనాలకు గురవుతుంది. 2005లో సంభవించిన భారీ భూకంపం వల్ల లక్షమంది మృతి చెందగా, మరో 30 లక్షల మంది నిరాశ్రయులయ్యారు. దీనివల్ల ఈ ప్రాంతం మౌలిక సదుపాయాలు, ఆర్థిక వ్యవస్థ విధ్వంసమయ్యాయి. వ్యవసాయం, పర్యాటకం, సేవలు పైనే ఈ ప్రాంతం ఆర్థిక వ్యవస్థ ఆధారపడి ఉంది. ఒకవంక పాకిస్తాన్, మరోవంక విదేశీ సాయాలతోనే పిఒకె మనుగడ సాగిస్తోంది. దాదాపు 87% పిఒకె కుటుంబాలకు వ్యవసాయ భూములు ఉన్నాయి. పిఒకెలో ద్రవ్యోల్బణ ఒత్తిడి ఎక్కువగానే ఉంది. దీనికి వ్యతిరేకంగా ఆందోళనలు తలెత్తుతున్నాయి. పాకిస్తాన్ ప్రభుత్వ ఉదారవాద విధానాలు, నిరుద్యోగం, అధిక వలసలు ఇవన్నీ తీవ్ర సమస్యలుగా వెంటాడుతున్నాయి. నిరుద్యోగ రేటు 33% వరకు ఉంది. ఉపాధి కోసం యువత గల్ఫ్‌దేశాలకు వలసపోతున్నారు. గత కొన్ని రోజులుగా పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో అక్కడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు ఆందోళనలు సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను భారత్‌లో విలీనం చేయాలన్న డిమాండ్ పెరుగుతోంది. అసలే ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉండటం, పిఒకెలో ఉన్న వనరులను స్థానిక ప్రజలకు కాకుండా పాక్‌లోని ఇతర ప్రాంతాలకు ప్రభుత్వం తరలించుకుపోతుండడంతో స్థానికుల్లో తీవ్ర అసంతృప్తి పెరుగుతోంది. ఇక్కడి జలవిద్యుత్‌ను పాకిస్థాన్‌లోని ఇతర ప్రాంతాలు, నగరాలకు సరఫరా కోసం తరలిస్తున్నారని స్థానికులు ధ్వజమెత్తుతున్నారు. హక్కుల కోసం ప్రజలు వీధికెక్కుతున్నారు. ఈ పరిణామాలన్నీ పిఒకెపై పాకిస్థాన్ ప్రభుత్వ పట్టుకోల్పోడానికి దోహదం చేస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. ఇవన్నీ గమనించి పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను తమ పాలన లోకి తెచ్చుకోవాలని భారత ప్రధాని మోడీ ఆకాంక్షిస్తున్నారు. అంతేకాదు చర్చల్లో ఇదే ప్రధాన అజెండాగా నిలుస్తోంది.

ఈరోజు తెలంగాణ
ప్రజల ఆయుధం..

గురువారం 14 మే 2025



# వేసవి విడిదిలు ఇవి..

రోజు రోజుకూ ఎండలు మండిపోతున్నాయి. ఈ సమయంలో చల్లటి ప్రదేశాలకు వెడితే ఎంతో బాగుంటుంది. అక్కడ కూల్ కూల్‌గా ఉంటుంది. ఎంతో ఎంజాయ్ మెంట్ కూడా ఉంటుంది. అలాంటి సమ్మర్ డెస్టినేషన్స్ కొన్ని ఉన్నాయి. వాటిల్లో ఒకటి న్యూజిలాండ్. ఇక్కడ ఎన్నో చల్లటి ప్రదేశాలు ఉన్నాయి. ముఖ్యంగా క్వీన్స్‌టౌన్‌ని అస్సలు మిస్సవద్దు. ఇది రిసార్ట్ టౌన్. కొండలతో ఈ ప్రదేశం ఎంతో అందంగా ఉంటుంది.

అంతేకాదు స్కైయింగ్, క్రాస్ కానియాన్ జిప్‌లైనింగ్ వంటి అడ్వెంచర్ స్పోర్ట్సులు ఎన్నో ఇక్కడ ఉన్నాయి. ఇక్కడికి వెళ్లేటప్పుడు ఇన్‌సెక్ట్స్ రెపలెంట్ తీసుకెళ్లడం మాత్రం మర్చిపోవద్దు. ఎందుకంటే అక్కడ ఎటుచూసినా పచ్చదనం ఉండడం వల్ల రకరకాల పురుగుపుట్రా కూడా బానే ఉంటాయి. అందుకే రెపలెంట్ తప్పనిసరిగా తీసుకెళ్లాలి. మరో సమ్మర్ డెస్టినేషన్ శ్రీలంక. అక్కడ జంగల్ సఫారీలున్నాయి. అంతేకాదు పురాతన దేవాలయ కట్టడాలు కూడా ఎన్నో ఉన్నాయి. ఇసుక బీచుల్ని చూస్తాం. సర్ఫింగ్ కూడా చేయొచ్చు. అక్కడ న్యువారా ఎలియా అనే ప్రదేశం ఉంది. అక్కడ చూడాల్సిన వాటిల్లో హార్స్ రేసింగ్ ఒకటి. స్పోర్ట్‌కార్ హిల్-క్లైంబ్స్ కూడా అక్కడ ఉన్నాయి. బోలెడు టీ, వెజిటబుల్ ఫామ్స్ ఉన్నాయి. అక్కడ రాత్రి సమయంలో టెంపరేచర్లు బాగా పడిపోతాయి కాబట్టి లైట్ జాకెట్ లేదా రగ్గును త ప్పనిసరిగా తీసుకెళ్లాలి. సమ్మర్‌లో చూడాల్సిన మరో ప్రదేశం ఐస్‌లాండ్. ఇక్కడ విక్ ఇ మిర్దాల్ అనే గ్రామాన్ని తప్పనిసరిగా చూడాలి. ఇక్కడ బాగా చల్లగా ఉంటుంది. విచిత్రమేమిటంటే ఈ ప్రాంతం అగ్నిపర్వతాలకు నెలవు. హాట్‌స్ప్రింగ్స్, వాటర్‌ఫాల్స్, గ్లేషియర్స్, బ్లాక్ శాండ్ బీచ్‌లను ఇక్కడ చూడొచ్చు. విక్ ఇ మిర్దాల్ గ్రామం కట్లా అనే అగ్నిపర్వతం పైన ఉంది. నల్ల రాళ్లతో కూడిన బీచ్‌ను ఇక్కడ చూడొచ్చు. ఇక్కడకు వెళ్లేటప్పుడు వులెన్ వేర్ తీసుకెళ్లాలి.

# అడవుల్లో షికారు



వన్యప్రాణుల్ని దగ్గర్నుంచి చూడాలంటే జూకి వెళ్లాలి. కానీ ఎన్‌క్లోజర్‌లలోకంటే అడవిలో స్వేచ్ఛగా విహరించే జంతువుల్ని చూస్తే ఆ మజానే వేరు. ఇలాంటి అనుభవాన్ని సొంతం చేసుకోవాలంటే ఈ ఫారెస్ట్ డెస్టినేషన్ ప్లాన్ చేయాలి.

పెరియార్ వైల్డ్‌లైఫ్ శాంక్చురీ

777 కి.మీ విస్తీర్ణం ఉన్న ఈ శాంక్చురీ కేరళలో ఉంది. దీన్లో అడవి దున్నలు, సాంబార్ డీర్, అడవి పందులు, వెయ్యి దాకా ఏనుగులు, 35 నుంచి 40 పులులు ఉన్నాయి. మౌంటెన్ సీనరీ, జంగిల్ వాక్‌కు అనుకూలమైన ఈ శాంక్చురీ జంతు ప్రేమికులకు కన్నుల పండగే! దీని నడిబొడ్డున ఉన్న క ృత్రిమ సరస్సు శాంక్చురీ మొత్తానికి ప్రధాన ఆకర్షణ. 1895లో బ్రిటిషర్లు వన్యప్రాణుల దాహార్తి తీర్చటం కోసమే ఈ కొలనును ఏర్పాటు చేశారు. ఉదయం ఈ కొలను దగ్గరకు చేరుకుంటే దాదాపు అన్ని రకాల వన్యప్రాణులను చూడొచ్చు. ఇందుకోసం ఇక్కడ బోట్ క్రూజ్‌లు అందుబాటులో ఉంటాయి. బోట్ మీద అప్పర్ డెక్ మీదకు చేరుకుంటే ఈ జంతువుల్ని స్పష్టంగా చూసే వీలుంటుంది. ప్రయాణ సమయానికి గంట ముందే పడవ దగ్గరికి చేరుకుంటే నచ్చిన సీట్లో కూర్చోవచ్చు. ఉదయం 7 గంటల క్రూజ్ అన్ని రకాల అనుకూలమైనది. ఇలా కుదరకపోతే సొంతంగా బోట్ అద్దెకు తీసుకునే వెసులుబాటు కూడా ఉంది. అడవిలో నీళ్లు లేనప్పుడు మాత్రమే జంతువులు ఈ సరస్సు దగ్గరకు వస్తాయి. కాబట్టి వర్షాకాలంలో కాకుండా వేసవిలోనే ఈ ట్రిప్ ప్లాన్ చేసుకోండి.

ఇలా చేరుకోవచ్చు: పెరియార్‌కు దగ్గరున్న ఎయిర్‌పోర్ట్‌లు తమిళనాడులోని కొచ్చి లేదా మధురై. రైల్లోనైతే కొట్టాయం వరకూ వెళ్లొచ్చు. రోడ్డు ద్వారానైతే మధురై, కుమిలి, ఎర్నాకుళంల నుంచి నేరుగా బస్సులుంటాయి. విశాఖపట్నం నుంచి కొచ్చికి విమానాలున్నాయి. రానుపోను ఛార్జీ 11 వేలు. అక్కడికి చేరుకుని టాక్సీలో శాంక్చురీ ఉన్న టెక్కడి చేరుకోవచ్చు. హైదరాబాద్ నుంచైతే కొచ్చికి నేరుగా విమానంలో చేరుకుని అక్కడినుంచి 154 కి.మీ దూరంలో ఉన్న టెక్కడికి క్యాబ్‌లో వెళ్లిపోవచ్చు. వైజాగ్, హైదరాబాద్‌ల నుంచి ట్రైన్ అయితే కొట్టాయం వరకు చేరుకుని అక్కడినుంచి క్యాబ్ ద్వారా టెక్కడికి వెళ్లాలి. ఛార్జీలు 600 నుంచి 800 రూ.

ముదుమలై సఫారీ

తమిళనాడులోని మైసూరు, ఊటీల మధ్యలో ఉన్న ముదుమలై నేషనల్ పార్క్ వన్యప్రాణులకు నిలయం. విస్తారమైన ఈ చిక్కని అడవిలో ఏనుగులు, అడవిదున్నలు మొదలు పులులు కూడా ఉంటాయి. ఈ నేషనల్ పార్క్‌లో సఫారీలే ప్రత్యేక ఆకర్షణ. అడవిగుండా తెప్పకాండు జంక్షన్ దాటి పది కి.మీ ప్రయాణిస్తే సఫారీ ఆఫీస్ చేరుకోవచ్చు. ఇక్కడ జీప్, వ్యాన్, ఎలిఫెంట్ సఫారీల్లో నచ్చిన దాన్ని ఎంచుకోవచ్చు. ప్రతి ఉదయం, సాయంత్రం వ్యాన్ సఫారీ ఉంటుంది. సఫారీ 30 నిమిషాలపాటు సాగుతుంది. ఇక జీప్ సఫారీ అడవి లోపలికి వెళ్లకపోయినా ప్రధాన ప్రదేశాలను చుట్టి వస్తుంది. ప్రైవేటు జీప్ ఆపరేటర్లు నడిపే వీటిని తెప్పకాడు సఫారీ ఆఫీసు దగ్గరే ఎక్కాలి. ఏనుగు సఫారీని ఇక్కడి ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ నడుపుతుంది. టిక్కెట్లు ఊటీలోని ఫారెస్ట్ ఆఫీసలోనే కొనాలి. సఫారీ ఆఫీస్ ఎదురుగా ఉన్న ఎలిఫెంట్ ఇంటరాక్టివ్ క్యాంప్‌లో ఏనుగులకు ఆహారం పెట్టడం, వాటి చేత చిన్న చిన్న పనులు చేయించటంలాంటివి చూడొచ్చు. ముదుమలై ట్రైబల్స్ తయారుచేసిన ఉత్పత్తులు ముదుమలై టైగర్ రిజర్వ్ సావనీర్ షాప్‌లో కొనుక్కోవచ్చు.

ఇలా చేరుకోవచ్చు: హైదరాబాద్ నుంచి కోయంబత్తూరుకు విమానంలో వెళ్లి అక్కడినుంచి క్యాబ్ ద్వారా ముదుమలై చేరుకోవచ్చు. ప్రయాణ ఖర్చు 4 వేలు. ట్రైన్‌లో కూడా ఇదే దారి. ఖర్చు 2500. విశాఖపట్నం నుంచి వెళ్లాల్సివస్తే ట్రైన్‌లో నేరుగా కోయంబత్తూరు వెళ్లి అక్కడినుంచి క్యాబ్‌లో ముదుమలై చేరుకోవచ్చు. ప్రయాణ ఖర్చు 2000.

కన్హా నేషనల్ పార్క్

మధ్యప్రదేశ్‌లోని కన్హ నేషనల్ పార్క్‌లో పులులు, చిరుతపులులు, జింకలు, అడవిదున్నలు, 300 రకాల పక్షులు చూడొచ్చు. ఈ అడవిలో ప్రవేశించటానికి మూడు దార్లుంటాయి. వీటిలో ఫేమస్ గేట్ ఖతియా. ఇది ఖతియా గ్రామంలో ఉంటుంది. మిగతా రెండు ముక్కి, సరాహి. కన్హా సఫారీలో విహరించాలంటే ప్రయాణానికి 120 రోజుల ముందుగానే ఆన్‌లైన్‌లో టిక్కెట్స్ రిజర్వ్ చేసుకోవాలి. వీటిలో కేవలం 10 శాతం టిక్కెట్లను ఓపెనింగ్‌కి 10 నిమిషాలముందు సఫారీ గేటు దగ్గర విక్రయిస్తారు. అడవిలో మరింత లోపలికి వెళ్లాలనుకుంటే దానికి అదనంగా చెల్లించాలి. ఉదయం 6 నుంచి 11 గంటలవరకూ, మధ్యాహ్నం 3 నుంచి 6 వరకూ రెండు సఫారీ స్లాట్స్ ఉంటాయి. వీటిలో ఉదయం సఫారీ ఎంచుకుంటే పులుల్ని చూసే వీలుంటుంది.

ఇలా చేరుకోవాలి: హైదరాబాద్ నుంచి నాగపూర్, జబల్‌పూర్, రాయ్‌పూర్...వీటిలో ఏదో ఓ చోటికి చేరుకుని అక్కడినుంచి టాక్సీలో పార్క్‌కు చేరుకోవచ్చు. విమాన ఛార్జీ 3 వేలు. విశాఖపట్నం నుంచి కూడా ఇదే దారిన వెళ్లాలి. విమాన చార్జీ 3 వేలు. ట్రైన్‌లో వెళ్లాలంటే దగ్గరున్న గోండియా జంక్షన్‌కు చేరుకుని అక్కడినుంచి పార్క్‌కు చేరుకోవచ్చు.

సత్పుర నేషనల్ పార్క్

ఈ పార్క్ మధ్యప్రదేశ్‌లోని హొషంగాబాద్‌లో ఉంది. లోతైన లోయలు, ఎత్తైన కొండ చరియలు, వాటర్‌ఫాల్స్, సాల్ చెట్లతో నిండిన చిక్కని అడవి ఈ నేషనల్ పార్క్ ప్రత్యేకతలు. ఇక ఈ అడవిలోని జంతువులను చూడటానికి ఇక్కడ రకరకాల సఫారీలు ఉంటాయి. కేవలం పులుల కోసమే ప్రత్యేకించిన ఎలిఫెంట్ సఫారీలో ఏనుగుల మీదకి ఎక్కి పులులను ఎంతో దగ్గర్నుంచి చూసి ఫొటోలు తీసుకోవచ్చు. ఇలా కాదనుకుంటే సొంతంగా గంట రెండు గంటలపాటు ఏనుగులను అద్దెకు తీసుకుని అడవిలో విహరించొచ్చు. బోట్, కనోయి లేదా కయాక్‌ల మీద నది ఒడ్డున ప్రయాణిస్తూ పక్షుల్ని చూడొచ్చు. హొటల్‌వాళ్లు ఏర్పాటుచేసే జీప్ సఫారీలు కూడా ఎంచుకోవచ్చు.


ఇలా చేరుకోవాలి: ఈ పార్క్‌కు దగ్గరగా భోపాల్, జబల్‌పూర్, నాగపూర్‌ల్లో విమానాశ్రయాలున్నాయి. కాబట్టి అక్కడికి విమానం ద్వారా చేరుకుని టాక్సీ ద్వారా పార్క్‌కు చేరుకోవచ్చు. ఇక్కడికి దగ్గర్లోని రైల్వే స్టేషన్లు ఇటార్సి, పిపారియా, సోహగ్‌పూర్‌లో ఉన్నాయి. ఇక్కడికి చేరుకుని టాక్సిలో పార్క్‌కు వెళ్లొచ్చు. విమానంలో వెళ్లాలంటే విశాఖపట్నం నుంచి ముందుగా హైదరాబాద్ లేదా ఢిల్లీ చేరుకుని అక్కడినుంచి భోపాల్‌కు మరో విమానంలో వెళ్లాలి. మొత్తం ప్రయాణానికి 10 వేలు ఖర్చవుతుంది. భోపాల్ నుంచి పార్క్‌కు నేరుగా ట్రైన్లున్నాయి. ఛార్జీ 600. హైదరాబాద్ నుంచైతే భోపాల్‌కు విమాన ఖర్చు 4 వేలు, ట్రైన్ ఖర్చు 1400. బస్‌లో వెళ్లాలంటే నాగ్‌పూర్ అక్కడినుంచి భోపాల్ చేరుకోవచ్చు. మొత్తం ఖర్చు 1400.

# లంకలో రామాయణ యానం

రావణుడు సీతను ఎత్తుకెళ్లి దాచిన ప్రదేశం. హనుమంతుడు దహనం చేసిన నగరం. లక్ష్మణుని కోసం ఆంజనేయుడు తెచ్చిన సంజీవని పర్వతం ఉన్న ప్రదేశం. రాముడు రావణుణ్ణి సంహరించిన స్థలం. అదే.. శ్రీలంక. రామాయణానికి సంబంధించిన ఎన్నో ఆనవాళ్లను ఇప్పటికీ పదిలంగా దాచుకున్న శ్రీలంకను తప్పక సందర్శించాల్సిందే. ఆ వివరాలు ఇవి.

సీతమ్మను వెతుకుతూ లంకను చేరిన హనుమంతుడు ఆ నగర సౌందర్యాన్ని చూసి అబ్బురపడ్డాడట. ఇది లంకా పట్టణమేనా? పొరపాటున స్వర్గలోకానికి వచ్చానా? అని అనుకున్నాడట. హనుమంతుణ్ణి సైతం మైమరపింప చేసిన లంకానగర శోభ శ్రీలంకలో ఇప్పటికీ కనిపిస్తూనే ఉంటుంది.

గుర్లపోత : రావణుడికి సంబంధించిన అయిదు విమానాశ్రయాలను లంకలో చూడొచ్చు. గుర్లపోతలో విమాన మరమ్మత్తు కర్మాగారం కూడా ఉంది. వాల్మీకి రామాయణంలోనూ ఈ గుర్లపోత ప్రస్తావన ఉంది. రావణుడి విమానం పెద్ద నెమలి ఆకారంలో ఉండేదట. దీనిని సింహళ భాషలో గుర్లపోత అంటారు. అంటే పక్షివాహనం అని అర్థం. విమానాన్ని సింహళ భాషలో దండు మోనరా అంటారు. అంటే ఎగిరే నెమలి అని అర్థం.



సీతా కొటువ : సీతమ్మ కోట అని పిలుస్తారు. సీత ఇక్కడే ఉండేదని చెప్తారు.

అశోకవనం : అశోకవాటిక అని పిలిచే ఈ వనంలోనే సీతాదేవిని రావణుడు బంధించి ఉంచాడు. ఇక్కడి ప్రక ృతి శోభకు సీతమ్మ మురిసి, తనకు త్వరగా వశమవుతుందని ఆశించాడు. ఈ ప్రదేశంలో ఎవరు ప్రతిష్ఠించారో తెలియని వేల ఏళ్ల నాటి సీతారామచంద్రుల విగ్రహాలు మనకు కనిపిస్తాయి. తప్పక చూడాల్సిన ప్రదేశం ఇది.

సీత ఎలియా : సీత ఎలియా అంటే రావణుడు సీతమ్మను ఇక్కడికి రథంలో తెచ్చేందుకు వాడిన దారి అని అర్థం. సీతాదేవి కన్నీటితో ఏర్పడిన నీటికుండ అని ఇక్కడి ప్రజల విశ్వాసం పక్కనున్న వాగులో సీతమ్మ స్నానం చేసేదని చెప్తారు. ఈ నీటి కుండాన్ని ఆనుకుని హనుమంతుని అడుగులను ఇక్కడ చూడొచ్చు. వీటిలో కొన్ని అడుగులు పెద్దవి, కొన్ని చిన్నవి ఉంటాయి. హనుమంతుడు తన ఆకారాన్ని మార్చుకోగలడు అన్నదానికి ఇవి సంకేతంగా కనిపిస్తాయి.



ఉస్సంగోడ : ఇది రావణుడి విమానాశ్రయం. ఇక్కడికి సమీపంలోని మొక్కల్లో నల్లమట్టి ఉంటుంది. ఇది మామూలు నల్లరేగడి మట్టో లేక మరొకటో కాదు. బాగా కాలిపోయి ఉన్నట్లు కనిపించే మట్టి ఇది. ఈ మట్టి ఇలా ఎందుకు ఉందో ఇప్పటి వరకు ఏ శాస్త్రవేత్తలకు అంతుబట్టలేదు. హనుమంతుడి లంకాదహనం కారణంగా మట్టి ఈ విధంగా మారిందని చెబుతుంటారు.

ఇస్త్రీపుర : అంటే స్త్రీలు సంచరించే ప్రాంతం అని అర్థం. హనుమంతుడు లంకకు వచ్చి బీభత్సం చేసిన తరువాత రావణుడు ముందు జాగ్రత్త చర్యగా రావణుడు సీతాదేవిని అశోకవాటిక నుంచి ఇస్త్రీపురకు తరలించాడట. ఇక్కడి నుంచి కూడా రావణగోడా అనే ప్రాంతానికి సీతను తరలించినట్లు చెప్తారు. అది ఇస్త్రీపురకు మరోవైపున ఉంది.

గాయత్రి పీఠం (లంకాధీశ్వరార్ ఆలయం) : మేఘనాధుడు(ఇంద్రజిత్తు) తపస్సు చేసి శివుడిని మెప్పించిన స్థలం. ఇక్కడి శివలింగం నర్మదానది నుంచి వచ్చిందట. ఇది ఇక్కడి మొదటి గాయత్రి పీఠం.

పాతాళలోక : ఇది మైరావణుడి రాజ్యం. రామలక్ష్మణులను అపహరించిన మైరావణుడు వారిని ఈ ప్రదేశంలోనే దాచాడు. హనుమంతుడు వచ్చి మైరావణునితో పోరాడి రామలక్ష్మణులను తన భుజాలపై ఎక్కించుకుని తీసుకెళ్లాడు. ఈ ప్రదేశం అత్యంత అద్భుతంగా ఉంటుంది.

సంజీవని పర్వతం : ఇది రితిగలలో ఉంది. మేఘనాధుడి నాగాస్త్రానికి మూర్ఛపోయిన లక్ష్మణుడికి స్ప ృహ తెప్పించడానికి హనుమంతుడు సంజీవని మూలిక తెచ్చేందుకు వెళ్తాడు. అయితే సంజీవని మూలిక ఏదో తెలియక మొత్తం కొండనే పెకిలించుకుని వస్తాడు. అది అయిదు ముక్కలై రుమసల, ఇంగాల్, రితిగల, తొలుకొండ, ఇంగిరిపితియ అనే ఐదు చోట్ల పడిందట. ఈ పర్వతాన్ని రాముసోలా అని ఇక్కడి ప్రజలు పిలుస్తారు. ఈ పర్వతం ఒక విచిత్రమైన పర్వతం. ఇది ఆంజనేయుడు తీసుకువచ్చిన సుమేరు పర్వతమే అనడానికి అనేక కారణాలున్నాయి. ఇలాంటి పర్వతభాగం శ్రీలంకలో మరెక్కడా కనిపించదు. మనకు ఇది మామూలు కొండ. కానీ శ్రీలంక ప్రజలకు ఆసుపత్రిగా ఉపయోగపడుతుంది. ఈ పర్వతంలో దొరికే మొక్కలన్నీ ఔషధ మొక్కలే కావటం గమనార్హం. ఈ ఔషధ మొక్కలు పెరగాలంటే ప్రత్యేకమైన మట్టి కావలసి ఉంటుంది. ఈ కొండపై మనకు కనిపించే మట్టి హిమాలయాల్లో మాత్రమే సాధారణంగా కనిపిస్తుంది.

కెలీనియా : రావణుడి తమ్ముడు విభీషణుడి రాజభవనం ఉన్న ప్రాంతం. ప్రస్తుతం బౌద్ధ ధర్మాన్ని పాటిస్తున్న శ్రీలంకలో కెలినియా చాలా ముఖ్యమైన ప్రదేశం. బుద్ధ భగవానుడు ఈ ప్రాంతానికి వచ్చినట్టు చరిత్ర చెబుతుంది. బౌద్ధులు శ్రీలంకకు వస్తే కెలినియా చూడకుండా వెళ్లరు. ఆ పక్కనే విభీషణుడి భవనాన్నీ సందర్శిస్తారు. లంక పార్లమెంటులో విభీషణుడి చిత్రపటం సైతం ఉంటుంది.

దునువిల : ఈ ప్రదేశాన్ని కూడా తప్పక చూడాలి. ఇదొక సరోవరం. దునువిల అంటే బాణాన్ని ప్రయోగించిన సరోవరం అని అర్థం. రాముడు రావణుడిపై ఇక్కడే బ్రహ్మాస్త్రం ప్రయోగించాడని చెప్తారు. దీనిపక్కనే ఒక ఎత్తైన కొండ ఉంటుంది. ఇక్కడి నుంచే రామసైన్యాన్ని మొదటిసారి చూశారట.

కటరగమ : యుద్ధం చివరి రోజున ఇంద్రుడి కోరికపై కార్తికేయుడు యుద్ధరంగానికి వచ్చాడట. అందుకు గుర్తుగా ఇక్కడ కార్తికేయుడి ఆలయం కనిపిస్తుంది.

ఎహంగల : అంటే బెడ్‌రాక్ (విశ్రామరాయి) అని అర్థం. ఇక్కడే రావణుడి దేహాన్ని ప్రజలు చివరిసారి నివాళి అర్పించేందుకు ఉంచారట. ఈ కొండ 3 మైళ్ల దూరం నుంచి, మూడు పక్కల నుంచి స్పష్టంగా కనిపిస్తుందట.

దివురుంపోల : దీనర్థం ఒట్టు వేసిన ప్రదేశం. ఇక్కడే సీతమ్మ అగ్నిపరీక్షకు గురై నిలిచిందట. శ్రీలంక న్యాయవ్యవస్థ కూడా ఇక్కడి ఆలయాన్ని గౌరవించి ఇక్కడ వివాదాలకు తీర్పు చెప్పటాన్ని సమ్మతిస్తుందట.

మునీశ్వర్ం : రాముడు పుష్పకవిమానంలో తిరిగి వెళ్తుండగా రావణుడిని చంపిన బ్రహ్మహత్యాపాతకం వెంట పడసాగింది. అయితే ఈ మునీశ్వరం అనే ప్రాంతానికి రాగానే ఆ దోషం రాముడికి కనిపించలేదట. వెంటనే శివుణ్ణి ప్రార్థించి దోష నివ ృత్తికి ఉపాయం కోరగా శివుడు మానవారి, తిరుక్కోణేశ్వరం, తిరుకేదేశ్వరం, రామేశ్వరంలో శివలింగాలు ప్రతిష్ఠించమని ఆదేశించాడట.

తిరుక్కోణేశ్వరం : ఇక్కడ అగస్త్య మహాముని శివుడి ఆజ్ఞతో ఆలయం నిర్మించాడట. రాముడు ఇక్కడి లింగాన్ని ఆరాధించినట్లు చెప్తారు. ఈ ఆలయాన్ని దర్శించాల్సిందే.

కన్నియ : తన తల్లి అంత్యక్రియల తరువాత స్నానాదులకు మంచి నీరు కరువైందట. అప్పుడు రావణుడు తన త్రిశూలంతో ఏడుసార్లు నేలను గట్టిగా కొట్టాడట. దీంతో ఏడు ప్రాంతాలలోని నీటి ధార ఉబికి వచ్చింది. సముద్రానికి దగ్గరలో మంచినీటి బావులు ఇవి. ఈ ఏడింటిలో నీటి ఉష్ణోగ్రతలు ఏడు రకాలుగా ఉంటాయి. ప్రత్యక్షంగా వాటిని చూడొచ్చు.

సొరంగ మార్గాలు : రావణుడి నిర్మాణ నైపుణ్యాన్ని చాటి చెప్తూ ఇక్కడ అనేక భూగ ృహాలు ఒకదానితో ఒకటి అనుసంధానించబడి ఉంటాయి.

ఇవి మానవ నిర్మితాలని తెలుస్తుంటుంది. ఆనాటి నైపుణ్యం తెలియాలంటే ఈ సొరంగాలను తప్పక చూడాల్సిందే.

ఎలా చేరుకోవచ్చు ? : హైదరాబాద్, విశాఖపట్నం నుంచి కొలంబొకు విమానసర్వీసులున్నాయి. వీసా తీసుకోవడం తప్పనిసరి. రానుపోను విమాన చార్జీలు 15 వేల రూపాయలు అవుతాయి .

# నోవోటెల్ ఇమాజికా కొత్త సెలవు విడిది



దైనందిన జీవితం నుంచి బయటపడి కోరుకున్నట్లుగా గడిపేందుకు అనువైన ఒక చక్కని ప్రదేశమే థీమ్ పార్క్ ఇమేజికా. ఒక నే పథ్య పార్క్, ఒక వాటర్ పార్క్, స్నో పార్క్ ఒక హొటల్ ఇలా అన్నింటినీ అంతర్జాతీయ ప్రమాణాలతో ఉండేలా ఇమేజికా మీకు ఒకేచోట అందిస్తుంది. అత్యాధునికమైన హొటళ్లల్లో తలమానికం లాంటిది నోవోటెల్ ఇమేజికా. విభిన్నమైనవన్నీ ఒకే చోట కేంద్రీక ృతమై ఉన్నాయి. ఈ సెలవు విడిదిని మరింత ఉత్సాహంగా మార్చేందుకు గాను, త్వరలోనే ఆసియాలోనే అతి పెద్దదైన స్నో పార్క్ కూడా ఇమేజికాలో ప్రారంభం కానుంది. ఈ విషయమై “భారతదేశంలో అంతర్జాతీయ ప్రమాణాలతో సెలవులు గడిపే అనుభూతిని కలిగించే ప్రదేశాన్ని ఏర్పాటుచేయడం, ఒక కమ్మని కల సాకారమైనట్లు అనిపిస్తోంది. ఇతర దే శాలకు వెళ్లే పనిలేకుండా దేశంలోనే విడిది కోరుకునే వారికి అత్యుత్తమమైన కేంద్రమిది. మా అతిథులనుంచి వచ్చిన స్పందనలతో మీటింగ్‌లు, ఇన్సెంటివ్‌లు, కాన్ఫరెన్స్‌లు, ఎగ్జిబిషన్లతో పాటుపెళ్లిళ్లు, కుటుంబ సెలవు పర్యటనలకు అనుకూలంగా ఇమేజికాను రూపొందిస్తున్నాం” అన్నారు యాడ్‌ల్యాబ్స్‌కు చెందిన పూజా శెట్టిదేవరా. ఇమేజికాలో నడిచే విలాసవంతమైన నాటకంలో ఎవరైనా భాగం కావచ్చు. అలీబాబా డెన్‌లో దొంగలను కాల్చేయవచ్చు. భారతీయ డైనోసార్ అయిన రాజాసారస్ నుంచి మిమ్మల్ని మీరు కాపాడుకోవచ్చు. మేజిక్ రంగుల రాట్నంలో తిరగవచ్చు. సరస్సులో కనిపించే జీవాలతో ఆడుకోవచ్చు నీటి తుపాకులతో మీ ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకుని కాల్చవచ్చు. ఇలా మిమ్మల్ని అబ్బురపరిచే ఎన్నెన్నో ఆటలు, నేపథ్యాల సమాహారమే ఈ నోవోటెల్ ఇమేజికా. కల్పిత సముద్రాల్లో అట్టడుగు ప్రాంతాల్లోకి డ్రైవ్ చేసి, డార్క్ ప్రిన్స్ రహస్యాలను ఛేదించవచ్చు. గోల్డ్ రష్, నైట్రో, స్క్రీమ్ మెషీన్, డీప్ స్పేస్, డేర్ 2 డ్రావ్ వంటివి మిమ్మల్ని గుక్క తిప్పుకోనీకుండా ఉర్రూతలూగిస్తాయి. ఈ పార్కుల్లో వినోదం, నవ్వులు, సాహసం, విందు, షాపింగ్, ఆతి?థ్యం అన్నీ ఉన్న అద్భుత మైన విడిది ప్రాంతమిది. ఇమేజికా, ఆక్వామేజికాల్లో ప్రవేశానికి టికెట్ ధరలు వరుసగా రూ. 1599, 899. సెలవు విడిదిని, నేపథ్య పార్కులను భారత దేశంలో తిరిగి నిర్వచించే స్థాయిలో ఎదురుతున్న ఈ పార్కు మీ కుటుంబానికి అత్యధిక వినోదాన్ని తప్పనిసరిగా అందిస్తుంది.



ఈరోజు తెలంగాణ ప్రజల ఆయుధం..

గురువారం 14 మే 2025

# పాకిస్థాన్ ఎకానమీని చావుదెబ్బ కొట్టిన ప్రధాని మోదీ! ఈ 5 చర్యలే అందుకు కారణం..










%మే 10న భారత్, పాకిస్తాన్ కాల్పుల విరమణకు అంగీకరించినప్పటికీ, పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత భారత్ తీసుకున్న ఐదు కీలక నిర్ణయాలు పాకిస్థాన్‌ను చావుదెబ్బ తీశాయి. ఇప్పుడే కాదు భవిష్యత్తులో కూడా పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థను అవి ప్రభావితం చేస్తూనే ఉంటాయి. సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయడం, గగనతలాన్ని మూసివేయడం, ప్రత్యక్ష, పరోక్ష వాణిజ్యంపై పూర్తి నిషేధం వంటి ఈ చర్యలే అందుకు కారణం. ఉగ్రవాదం, వాణిజ్యం రెండు కలిసి సాగవు అంటూ ప్రధాని మోదీ పాకిస్థాన్‌కు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. అయితే భారత్ తీసుకున్న చర్యలు పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థపై ఎలా ప్రభావం చూపుతాయో ఇప్పుడు తెలుసుకుందాం..

మే 10న భారత్, పాకిస్తాన్ కాల్పుల విరమణకు అంగీకరించినప్పటికీ, పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత భారత్ తీసుకున్న ఐదు కీలక నిర్ణయాలు పాకిస్థాన్‌ను చావుదెబ్బ తీశాయి. ఇప్పుడే కాదు భవిష్యత్తులో కూడా పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థను అవి ప్రభావితం చేస్తూనే ఉంటాయి. సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయడం, గగనతలాన్ని మూసివేయడం, ప్రత్యక్ష, పరోక్ష వాణిజ్యంపై పూర్తి నిషేధం వంటి ఈ చర్యలే అందుకు కారణం. ఉగ్రవాదం, వాణిజ్యం రెండు కలిసి సాగవు అంటూ ప్రధాని మోదీ పాకిస్థాన్‌కు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. అయితే భారత్ తీసుకున్న చర్యలు పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థపై ఎలా ప్రభావం చూపుతాయో ఇప్పుడు తెలుసుకుందాం..సింధు జలాల ఒప్పందం నిలిపివేత.. 1960 సెప్టెంబర్ 19న కుదిరిన సింధూ జలాల ఒప్పందం.. భారత్, పాకిస్తాన్ మధ్య ఒక ముఖ్యమైన నీటి భాగస్వామ్య ఒప్పందం. తొమ్మిది సంవత్సరాల చర్చల తర్వాత ప్రపంచ బ్యాంకు దీనికి మద్దతు ఇచ్చింది. దీనిపై అప్పటి భారత ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ, పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ సంతకం చేశారు. భారత ప్రభుత్వం ప్రకారం.. పాకిస్తాన్ సింధూ నది వ్యవస్థపై ఎక్కువగా ఆధారపడి ఉంది. దాని 16 మిలియన్ హెక్టార్ల వ్యవసాయ భూమిలో 80 శాతం నీటిపారుదల, దాని మొత్తం నీటి వినియోగంలో 93 శాతం వాటా కలిగి ఉంది. ఈ నదీ వ్యవస్థ 237 మిలియన్ల మందికి మద్దతు ఇస్తుంది. గోధుమ, వరి, పత్తి వంటి కీలక పంటల ద్వారా పాకిస్తాన్ జిడిపిలో 25 శాతం వాటాను అందిస్తుంది. అయితే మంగళా, టార్బెలా వంటి ప్రధాన జలాశయాలలో పరిమితమైన లైవ్ వాటర్ నిల్వ, వార్షిక ప్రవాహ సామర్థ్యంలో కేవలం 10 శాతం (14.4 %హీూఖీ%) ఉండటంతో నీటి సరఫరాలో అంతరాయం వల్ల తీవ్రమైన వ్యవసాయ నష్టం, ఆహార అభద్రత, నగరాల్లో నీటి కొరత, విస్తృత విద్యుత్ అంతరాయాలకు కారణమవుతుంది. ఈ అంతరాయాలు వస్త్రాలు, ఎరువులు వంటి కీలక రంగాలను తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. ఇది విస్తృత ఆర్థిక, విదేశీ మారక ద్రవ్య సంక్షోభానికి దారితీస్తుంది.

సింధు జలాల ఒప్పందం నిలిపివేత.. 1960 సెప్టెంబర్ 19న కుదిరిన సింధూ జలాల ఒప్పందం.. భారత్, పాకిస్తాన్ మధ్య ఒక ముఖ్యమైన నీటి భాగస్వామ్య ఒప్పందం. తొమ్మిది సంవత్సరాల చర్చల తర్వాత ప్రపంచ బ్యాంకు దీనికి మద్దతు ఇచ్చింది. దీనిపై అప్పటి భారత ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ, పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ సంతకం చేశారు. భారత ప్రభుత్వం ప్రకారం.. పాకిస్తాన్ సింధూ నది వ్యవస్థపై ఎక్కువగా ఆధారపడి ఉంది. దాని 16 మిలియన్ హెక్టార్ల వ్యవసాయ భూమిలో 80 శాతం నీటిపారుదల, దాని మొత్తం నీటి వినియోగంలో 93 శాతం వాటా కలిగి ఉంది. ఈ నదీ వ్యవస్థ 237 మిలియన్ల మందికి మద్దతు ఇస్తుంది. గోధుమ, వరి, పత్తి వంటి కీలక పంటల ద్వారా పాకిస్తాన్ జిడిపిలో 25 శాతం వాటాను అందిస్తుంది. అయితే మంగళా, టార్బెలా వంటి ప్రధాన జలాశయాలలో పరిమితమైన లైవ్ వాటర్ నిల్వ, వార్షిక ప్రవాహ సామర్థ్యంలో కేవలం 10 శాతం (14.4 %హీూఖీ%) ఉండటంతో నీటి సరఫరాలో అంతరాయం వల్ల తీవ్రమైన వ్యవసాయ నష్టం, ఆహార అభద్రత, నగరాల్లో నీటి కొరత, విస్తృత విద్యుత్ అంతరాయాలకు కారణమవుతుంది. ఈ అంతరాయాలు వస్త్రాలు, ఎరువులు వంటి కీలక రంగాలను తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. ఇది విస్తృత ఆర్థిక, విదేశీ మారక ద్రవ్య సంక్షోభానికి దారితీస్తుంది.వాణిజ్యం రద్దు.. మే 2న జారీ చేసిన నోటిఫికేషన్‌లో %ఖీూ% 2023లో కొత్త నిబంధనను ప్రవేశపెట్టిన డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (%ణ+ఖీ%) పాకిస్తాన్ నుండి దిగుమతులపై పూర్తి నిషేధం విధించింది. ఈ నిర్ణయం “తదుపరి ఆదేశాలు వచ్చే వరకు పాకిస్తాన్‌లో ఉద్భవించే లేదా ఎగుమతి చేసే అన్ని వస్తువుల ప్రత్యక్ష లేదా పరోక్ష దిగుమతి లేదా రవాణాను తక్షణమే నిషేధించాలని” నిర్దేశిస్తుంది. ఇప్పటికే అధిక ద్రవ్యోల్బణం, బలహీనమైన ఆర్థిక వ్యవస్థతో పోరాడుతున్న పాకిస్తాన్‌పై ‘పరోక్ష’ దిగుమతుల నిషేధం తీవ్రంగా ప్రభావం చూపుతుందని భావిస్తున్నారు. భారత్, పాకిస్తాన్ మధ్య ప్రత్యక్ష వాణిజ్యం తక్కువగా ఉన్నప్పటికీ, గణనీయమైన పరిమాణంలో వస్తువులు థర్డ్ పార్టీ దేశాల ద్వారా వర్తకం నడుస్తోంది. ఒక నివేదిక ప్రకారం.. దాదాపు 500 మిలియన్ అమెరికన్ డాలర్ల విలువైన డ్రై ఫ్రూట్స్, రసాయనాలు వంటి వస్తువులు ఇతర దేశాల ద్వారా భారతదేశానికి చేరుకుంటాయి. భారతదేశం విధించిన నిషేధంతో పరోక్ష దిగుమతులను కూడా కవర్ చేస్తూ కస్టమ్స్ అధికారులు ఇప్పుడు మధ్యవర్తిత్వ దేశాల ద్వారా పాకిస్తాన్ వస్తువులను నిరోధించగలరని టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదించింది.

వాణిజ్యం రద్దు.. మే 2న జారీ చేసిన నోటిఫికేషన్‌లో %ఖీూ% 2023లో కొత్త నిబంధనను ప్రవేశపెట్టిన డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (%ణ+ఖీ%) పాకిస్తాన్ నుండి దిగుమతులపై పూర్తి నిషేధం విధించింది. ఈ నిర్ణయం “తదుపరి ఆదేశాలు వచ్చే వరకు పాకిస్తాన్‌లో ఉద్భవించే లేదా ఎగుమతి చేసే అన్ని వస్తువుల ప్రత్యక్ష లేదా పరోక్ష దిగుమతి లేదా రవాణాను తక్షణమే నిషేధించాలని” నిర్దేశిస్తుంది. ఇప్పటికే అధిక ద్రవ్యోల్బణం, బలహీనమైన ఆర్థిక వ్యవస్థతో పోరాడుతున్న పాకిస్తాన్‌పై ‘పరోక్ష’ దిగుమతుల నిషేధం తీవ్రంగా ప్రభావం చూపుతుందని భావిస్తున్నారు. భారత్, పాకిస్తాన్ మధ్య ప్రత్యక్ష వాణిజ్యం తక్కువగా ఉన్నప్పటికీ, గణనీయమైన పరిమాణంలో వస్తువులు థర్డ్ పార్టీ దేశాల ద్వారా వర్తకం నడుస్తోంది. ఒక నివేదిక ప్రకారం.. దాదాపు 500 మిలియన్ అమెరికన్ డాలర్ల విలువైన డ్రై ఫ్రూట్స్, రసాయనాలు వంటి వస్తువులు ఇతర దేశాల ద్వారా భారతదేశానికి చేరుకుంటాయి. భారతదేశం విధించిన నిషేధంతో పరోక్ష దిగుమతులను కూడా కవర్ చేస్తూ కస్టమ్స్ అధికారులు ఇప్పుడు మధ్యవర్తిత్వ దేశాల ద్వారా పాకిస్తాన్ వస్తువులను నిరోధించగలరని టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదించింది.

ఎయిర్ స్పేస్ మూసివేయడం.. పాకిస్తాన్ రిజిస్టర్డ్, ఆపరేట్ చేయబడిన లేదా లీజుకు తీసుకున్న అన్ని విమానాలు వాణిజ్య, సైనిక, పౌర విమానాలు సహా భారత గగనతలాన్ని ఉపయోగించకుండా నిషేధిస్తూ ఇండియా ఎయిర్‌మెన్ (%చీూూవీ%) కు నోటీసు జారీ చేసింది. ఈ చర్య విమాన షెడ్యూల్‌లకు గణనీయంగా అంతరాయం కలిగిస్తుంది. ప్రయాణ సమయాలను పొడిగిస్తుంది. పాకిస్తాన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్ (%శూ×ూ%) నిర్వహణ ఖర్చులను పెంచుతుంది. విమాన ప్రయాణ వ్యవధిని పొడిగించడం వల్ల ఎక్కువ ఇంధనం, ఎక్కువ సిబ్బంది షిఫ్ట్‌లు అవసరం అవుతాయి.

ఎయిర్ స్పేస్ మూసివేయడం.. పాకిస్తాన్ రిజిస్టర్డ్, ఆపరేట్ చేయబడిన లేదా లీజుకు తీసుకున్న అన్ని విమానాలు వాణిజ్య, సైనిక, పౌర విమానాలు సహా భారత గగనతలాన్ని ఉపయోగించకుండా నిషేధిస్తూ ఇండియా ఎయిర్‌మెన్ () కు నోటీసు జారీ చేసింది. ఈ చర్య విమాన షెడ్యూల్‌లకు గణనీయంగా అంతరాయం కలిగిస్తుంది. ప్రయాణ సమయాలను పొడిగిస్తుంది. పాకిస్తాన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్ () నిర్వహణ ఖర్చులను పెంచుతుంది. విమాన ప్రయాణ వ్యవధిని పొడిగించడం వల్ల ఎక్కువ ఇంధనం, ఎక్కువ సిబ్బంది షిఫ్ట్‌లు అవసరం అవుతాయి.

సరిహద్దుల మూసివేత.. భారత్, పాకిస్తాన్ మధ్య ప్రధాన వాణిజ్య వారధి అయిన అట్టారి సరిహద్దును మూసివేయడం వలన పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన నష్టం వాటిల్లుతుందని భావిస్తున్నారు. ఈ చర్య వస్తువుల ప్రవాహానికి అంతరాయం కలిగిస్తుంది. ఈ మార్గంపై ఎక్కువగా ఆధారపడే చిన్న వ్యాపారులు, తయారీదారులపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. అదనంగా భారత యాత్రికులు వీసా లేకుండా పాకిస్తాన్‌లోని సిక్కుల అత్యంత గౌరవనీయమైన పుణ్యక్షేత్రాలలో ఒకదాన్ని సందర్శించడానికి వీలు కల్పించే కర్తార్‌పూర్ సాహిబ్ కారిడార్‌కు తాత్కాలికంగా నిలిపివేయాలని భారత్ తీసుకున్న నిర్ణయం ఆ ప్రాంతంలో పర్యాటకాన్ని ప్రభావితం చేస్తుంది.

సరిహద్దుల మూసివేత.. భారత్, పాకిస్తాన్ మధ్య ప్రధాన వాణిజ్య వారధి అయిన అట్టారి సరిహద్దును మూసివేయడం వలన పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన నష్టం వాటిల్లుతుందని భావిస్తున్నారు. ఈ చర్య వస్తువుల ప్రవాహానికి అంతరాయం కలిగిస్తుంది. ఈ మార్గంపై ఎక్కువగా ఆధారపడే చిన్న వ్యాపారులు, తయారీదారులపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. అదనంగా భారత యాత్రికులు వీసా లేకుండా పాకిస్తాన్‌లోని సిక్కుల అత్యంత గౌరవనీయమైన పుణ్యక్షేత్రాలలో ఒకదాన్ని సందర్శించడానికి వీలు కల్పించే కర్తార్‌పూర్ సాహిబ్ కారిడార్‌కు తాత్కాలికంగా నిలిపివేయాలని భారత్ తీసుకున్న నిర్ణయం ఆ ప్రాంతంలో పర్యాటకాన్ని ప్రభావితం చేస్తుంది.షిప్పింగ్, పార్శిల్ సేవలపై నిషేధం.. భారత్, పాకిస్తాన్ మధ్య షిప్పింగ్, పార్శిల్ సేవలను భారత ప్రభుత్వం నిషేధించడం వలన ఇప్పటికే వెంటిలేటర్‌పై ఉన్న పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థపై మరింత దెబ్బతినే అవకాశం ఉంది. షిప్పింగ్ కంపెనీలు తమ కార్యకలాపాలను తిరిగి మార్చవలసి రావచ్చు. దీని వలన డెలివరీలలో జాప్యం జరుగుతుంది. ప్రపంచ వాణిజ్య నెట్‌వర్క్‌లతో పాకిస్తాన్ కనెక్టివిటీకి అంతరాయం కలుగుతుంది. అదనంగా పాకిస్తాన్ నౌకలను భారత ఓడరేవులను ఉపయోగించడంపై నిషేధం ఇప్పటికే ఇబ్బందులు పడుతున్న దేశ లాజిస్టిక్స్, షిప్పింగ్ పరిశ్రమను మరింత దెబ్బతీస్తుంది. తగ్గిన వాణిజ్యం, పెరిగిన ఖర్చుల కారణంగా పాకిస్తాన్‌లో మొత్తం ఆర్థిక పరిస్థితి మరింత బలహీనపడవచ్చు. షిప్పింగ్, పార్శిల్ సేవలపై నిషేధం.. భారత్, పాకిస్తాన్ మధ్య షిప్పింగ్, పార్శిల్ సేవలను భారత ప్రభుత్వం నిషేధించడం వలన ఇప్పటికే వెంటిలేటర్‌పై ఉన్న పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థపై మరింత దెబ్బతినే అవకాశం ఉంది. షిప్పింగ్ కంపెనీలు తమ కార్యకలాపాలను తిరిగి మార్చవలసి రావచ్చు. దీని వలన డెలివరీలలో జాప్యం జరుగుతుంది. ప్రపంచ వాణిజ్య నెట్‌వర్క్‌లతో పాకిస్తాన్ కనెక్టివిటీకి అంతరాయం కలుగుతుంది. అదనంగా పాకిస్తాన్ నౌకలను భారత ఓడరేవులను ఉపయోగించడంపై నిషేధం ఇప్పటికే ఇబ్బందులు పడుతున్న దేశ లాజిస్టిక్స్, షిప్పింగ్ పరిశ్రమను మరింత దెబ్బతీస్తుంది. తగ్గిన వాణిజ్యం, పెరిగిన ఖర్చుల కారణంగా పాకిస్తాన్‌లో మొత్తం ఆర్థిక పరిస్థితి